జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -18 | గురువారం 28-9-2023 | పేజీలు -4. | వెల రూ.2/-

లియో ఆడియో ఫంక్షన్ క్యాన్సిల్..

కారణం అదేనా

12లో

రష్యా దాడులతో నల్లసముద్రం ఉక్కరి బిక్కిరి

వివరాలు 2లో

డెంగీ కలవరం..

రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

వివరాలు 2లో

ఎలాన్ మస్క్ సంచలన కామెంట్స్

బూస్టర్ డోస్ తీసుకున్నాక ఆసుపత్రి పాలు అయ్యాను – ఎలాన్ మస్క్

వివరాలు 2లో

దిక్కుమాలిన కాంగ్రెస్ మనకొద్దు

డబుల్ ఇళ్ల ప్రారంభంలో మంత్రి కెటిఆర్

రాజన్నసిరిసిల్ల,సెప్టంబర్27 **జనవాహిని**,దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ మనకొద్దని అంటూ..కాంగ్రెస్ పార్టీపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. దుయ్యబట్టారు. గంభీరావుపేటలో డబుల్ బెడ్రూం ఇళ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. గంభీరావుపేట మండలంలోని నర్మాల, కోళ్ళమద్ది, లింగన్నపేట మరియు గంభీరావుపేటలకు సంబంధించిన డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్‌ను నమ్మొద్దు. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడతారు. కాంగ్రెసోళ్ళు రోజుకు 48 గంటల కరెంట్ ఇస్తాం అంటారు. దిక్కు మాలిన పార్టీ మనకు వద్దు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవు. కాంగ్రెస్ వస్తే తాగు నీరు సమస్య వస్తుంది. ఎరువుల కోసం క్యూలో ఉండాల్సి వస్తుంది. కాంగ్రెస్‌లో ఏడాదికో సీఎం ఉంటాడు. ఐదేళ్లు ఐదుగురు సీఎంలు ఉంటారు.' అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

నేడు గణేశ్ నిమజ్జనం.. శోభాయాత్ర

భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం – ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

నగరంతో పాటు పలు ప్రాంతాల్లో గణెశిశ్ నిమజ్జనం

– శోభాయాత్ర కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

హైదరాబాద్,సెప్టంబర్27 **జనవాహిని** నగరంతో పాటు పలు ప్రాంతాల్లో గణెశిశ్ నిమజ్జనం గురువారం జరుగనుంది. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. హుస్సేన్ సాగర్‌తో పాటు పలు ప్రాంతాల చెరువల వద్ద ఏర్పాట్లు చేసారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు బందోబస్తులో నిమగ్నం అయ్యారు. గణెశిష్ శోభాయాత్ర, నిమజ్జనానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హోంమంత్రి మహమూద్ అలీ, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, ఉఊఓఅ కమిషనర్ రోనాల్డ్ రోస్, పోలీస్ కమిషనర్ అ÷ఎ ఆనంద్, ఉఊఓఅ ఇఐఅ జియా ఉద్దిన్, వాటర్ వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, వివిధ శాఖలకు చెందిన అధికారుల లతో కలిసి చార్మినార్ వద్ద నుండి ప్రత్యేక బస్సులలో ఉస్మాన్ గంజ్, మోజం జాహీ మార్కెట్, ఆబిడ్స్, లిబర్టీ, తెలుగుతల్లి ÷÷-ల ఓవర్ ల మీదుగా ఔ÷ఖీ మార్గ్ లో ఖైరతాబాద్ గణెశిశుడిని నిమజ్జనం చేసే క్రేన్ నెంబర్ 4 వద్దకు చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. శోభాయాత్ర సందర్భగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఖైరతాబాద్ వినాయకుడి వద్దకు

మిగతా 2లో

కేటీఆర్‌పై సెటైరికల్ కామెంట్స్ చేసిన రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ లేక టీఆర్ఎస్..

హైదరాబాద్:**జనవాహిని** కేసీఆర్ సర్కార్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రగతి భవన్ ఖాళీ చేయాల్సి వస్తుందనే భయం కేసీఆర్‌లో మొదలైంది.కేసీఆర్‌పై నమ్మకంలేకనే కవిత కోర్టుకు వెళ్లారని ఆసక్తికర కామెంట్స్ చేశారు. కవిత అరెస్ట్ కోర్ట్ జోక్యం వల్ల ఆగిపోయింది. వాళ్ల పార్టీపై కేటీఆర్‌కే క్లారిటీ లేదు. ఓసారి టీఆర్ఎస్ అని.. మరోసారి బీఆర్ఎస్ అని చెబుతున్నారని ఎద్దేవా చేశారు.కాగా, రేవంత్ రెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రేపు సాయంత్రం మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరుతారు. మైనంపల్లి ఫ్యామిలీకి రెండు టిక్కెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిసైడ్ చేసింది. వేముల వీరేశం చేరిక తొందరలోనే ఉంటుంది. చట్టంపై కేటీఆర్‌కు అవగాహన ఉందా?. ఎమ్మెల్సీల ఎంపిక చాలా కేటగిరీలలో జరుగుతుంది. కేటగిరీని బట్టి ఎంపిక విధానం ఉంటుంది. గవర్నర్ ఎంపికకు, ఎమ్మెల్సీల ఎంపికకు సంబంధం లేదని విమర్శించారు.కాంగ్రెస్ విజయభేరి సభ చూసి కేసీఆర్‌కు చలి జ్వరం వచ్చింది. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను దివాలా తీయించారు. కేసీఆర్ ఆరు లక్షల కోట్ల అప్పులు చేశారు. మా నాయకుడు రాహుల్ గాంధీ గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడం విడ్డూరం. రాహుల్ గాంధీ.. కేసీఆర్, కేటీఆర్‌లా బ్లఫ్ మాస్టర్ కాదు.. అన్ని నిజాలే మాట్లాడుతారు. ఎంఐఎం, బీఆర్ఎ స్‌లేని చోట బీజేపీకి ఓటు వేయాలని అసదుద్దీన్ చెప్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటేనని ఇప్పటికైనా ప్రజలు తెలుసుకోవాలి.

మిగతా 2లో

మరికొన్ని రోజులు జైలుకే చంద్రబాబు పరిమితం

- కోర్టుల్లో వరుసగా విచారణలు వాయిదా
- సుప్రీంలో క్వాష్ పటిషన్‌పై 3కు వాయిదా
- ఎసిబి కోర్టులో విచారణ 4కు వాయిదా

న్యూఢిల్లీ/అమరావతి,సెప్టంబర్27**జనవాహిని** : చంద్రబాబు నాయుడుకు మరికొన్ని రోజులు జైలు జీవితం తప్పేలా లేదు. కోర్టుల్లో వరుసగా కేసులు వాయిదా పడుతున్నాయి. తాజాగా సుప్రీంతో పాటు, ఎపి ఎసిబి కోర్టుల్లో కూడా విచారణలు వాయిదా పడ్డాయి. చంద్రబాబు దాఖలు చేసిన స్పెషల్

లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సీజేఐ బెంచ్ మంగళవారానికి అంటే అక్టోబరు 3కు వాయిదా వేసింది. అక్టోబరు 3న పిటిషన్ కి సంబంధించి అన్ని విషయాలు వింటామని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడించారు. తొలుత ఈ పిటిషన్ జస్టిస్ సంజీవ్

మిగతా 2లో

మలిదశ తెలంగాణ ఉద్యమంలో లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్,సెప్టెంబర్27 **జనవాహిని**:స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని రిజన, స్త్రీ ? శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ108వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాజీ మంత్రి, తెలంగాణ పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ సమాజానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. తొలి, మలిదశ తెలంగాణ పోరాటంలో ఆయన ఎంతో చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. తన జీవిత కాలమంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు. ఆమహనీయుడి సేవలు తెలంగాణకే గర్వకారణమని మంత్రి సత్యవతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్

వెంకటేశ్వర్లు, ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ బలరాం నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ ఎర్రయ్య, ఆర్‌సీవో రాజ్యలక్ష్మి, ఈఈ హేమలత, డీసీహెచ్ఎస్ వెంకట్ రాములు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం..

2లో

మెట్రో సేవల సమయం పొడిగింపు

నేడు మిలాద్ నబీ సెలవు

ఎపి ప్రభుత్వం ప్రకటన

2లో

దేశవ్యాప్తంగా డెంగీ కలవరం..

రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

దిల్లీ: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇటీవల డెంగీ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాల్లో డెంగీ జ్వరాల కేసులు భారీగా పెరుగుతున్నాయి.దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం.. అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సంసిద్ధతపై ఉన్నతాధికారులతో సమీక్ష జరిపిన కేంద్ర ఆరోగ్యశాఖ.. డెంగీ నివారణ, నిర్మూలన చర్యలు పటిష్ఠం చేయాలని అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు 95వేల డెంగీ కేసులు నమోదైనట్లు సమాచారం. 91 డెంగీ సంబంధిత మరణాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, దిల్లీ, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, కర్ణాటక, గుజరాత్, తెలంగాణ రాష్ట్రాల్లో డెంగీ కేసుల సంఖ్య

భారీగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ దిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డెంగీ నిర్మూలన, నియంత్రణతోపాటు నిర్వహణ చర్యలు పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ-మెయిల్ చూడని వైనం.. 'బెయిల్' వచ్చినా 3 ఏళ్లు జైల్లోనే! అన్ని రాష్ట్రాలకు స్క్రీనింగ్ కిట్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందించిందని, ఫాగింగ్‌తోపాటు ఐఈసీ కార్యకలాపాల కోసం ఆర్థిక సహాయాన్ని అందించినట్లు పేర్కొంది. వీటితోపాటు ఆరోగ్య కార్యకర్తలకూ శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. డెంగీ నిర్మూలన, నిర్వహణలో భాగంగా పర్యవేక్షణ, కేసుల నిర్వహణ, ల్యాబ్ పరీక్షలు, యాంటీజెన్ టెస్టు కిట్ల సేకరణ వంటి తదితర కార్యక్రమ అమలు ప్రణాళిక (పీఐపీ) కింద రాష్ట్రాలకు తగినన్ని నిధులు అందుబాటులో ఉంచినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ పేర్కొన్నారు.

ఎలాన్ మస్క్ సంచలన కామెంట్స్

న్యూఢిల్లీ,సెప్టెంబర్27 కొవిడ్-19 వ్యాక్సిన్‌పై బిలియనీర్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సంచలన కామెంట్స్ చేశారు. కరోనా వైరస్‌ను ఎదుర్కొనేందుకు రూపొందించిన వ్యాక్సిన్ తీసుకున్నాక తనలో అసలైన లక్షణాలు కనిపించాయని అన్నారు. ఇక బూస్టర్ డోస్ తర్వాత తాను ఆసుపత్రిపాలైనట్లు తెలిపారు. ఈ మేరకు మస్క్ తన ట్విట్టర్ (ఎక్స్) సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్-19 వ్యాక్సిన్ ప్రభావం తగ్గుతోందని, కొన్ని దేశాలు వ్యాక్సిన్ వాడకాన్ని నిలిపివేశాయని పేర్కొంటూ నెట్టింట ఓ వీడియో వైరల్ అయింది. అయితే దీనిపై స్పందించిన ఓ నెటిజన్.. 'కొత్త జాతులు, వ్యాక్సిన్ రోగనిరోధక శక్తి తగ్గిపోవడం కారణంగా సమర్థత మారుతుందని నేను భావిస్తున్నాను. ఎవరైనా ఇది 100 శాతం ప్రభావవంతంగా ఉందని చెప్పడం మూర్ఖత్వమే. ఏ వ్యాక్సిన్ 100 శాతం పూర్తి ప్రూఫ్ కాదు' అని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన మస్క్.. 'ప్రజలు తప్పనిసరిగా టీకా, మల్టిపుల్ బూస్టర్‌లను తప్పనిసరిగా తీసుకోవాలి అనే దారుణమైన డిమాండ్ గురించే నా ఆందోళనంతా. అది గందరగోళంగా ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను సుప్రీంకోర్టు చెల్లదని చెప్పే వరకు.. స్పేస్ ఎక్స్, అనేక ఇతర కంపెనీలు టీకాలు వేయించుకునేందుకు నిరాకరించిన వారిని తొలగించవలసి వచ్చేది. సిబ్బందిపై వ్యాక్సిన్ విధివిధానాలను ప్రైవేట్ కంపెనీలు బలవంతంగా అమలు చేసే విధానాలను పాటించడం కంటే జైలుకు వెళ్లడమే మేలు. నా విషయానికొస్తే.. వ్యాక్సిన్ ముగిసేలోపు నాకు అసలు కొవిడ్ వచ్చింది (తేలికపాటి జలుబు లక్షణాలు). మూడు వ్యాక్సిన్ డోస్‌లు తీసుకున్నా. మూడో షాట్ నన్ను దాదాపు ఆసుపత్రిపాలు చేసింది.

అదే వ్యాక్సిన్ తీసుకోని వారి విషయానికొస్తే.. నొవాక్ జకోవిచ్ రికార్డు స్థాయిలో గ్రాండ్‌స్లామ్‌లు గెలిచారు. ఇలా మాట్లాడుతున్నానంటే, నాకు టీకాలపై నమ్మకం లేనట్లు కాదు. నేనూ టీకా తీసుకున్నాను. అయినప్పటికీ.. నివారణ వ్యాధి కంటే అధ్వాన్నంగా ఉండకూడదు కదా' అంటూ ఎలాన్ మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

గణేష్ నిమజ్జనం..

మెట్రో సేవల సమయం పొడిగింపు..

హైదరాబాద్: హైదరాబాద్ నగరవ్యాప్తంగా(జంట నగరాల్లో) ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం జరుగుతోంది. అయితే, రేపు(గురువారం) ఖైరతాబాద్ మహా గణపతి, బాలాపూర్ నిమజ్జన కార్యక్రమాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో కీలక ప్రకటన చేసింది. మెట్రో సేవల సమయాన్ని పొడిగిస్తున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొంది.వివరాల ప్రకారం.. గణేష్ నిమజ్జనం సందర్భంగా మెట్రో సమయాల్లో మార్పులుచేశారు. ప్రయాణీకులకు గురువారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 1 గంట వరకు మెట్రో ట్రైన్ సేవలు అందుబాటులో ఉండనున్నట్టు మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. అలాగే, మెట్రో సర్వీలసులను కూడా పెంచినట్టు ఆయన తెలిపారు. శుక్రవారం రాత్రి ఒంటి గంటకు అన్ని స్టేషన్ల నుంచి చివరి సర్వీస్ బయలుదేరి అర్ధరాత్రి 2 గంటలకు చివరి స్టేషన్లకు చేరుకుంటాయని వెల్లడించారుమరోవైపు.. హైదరాబాద్ నగరవ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా భారీ వాన కురవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక, హుస్సేన్‌సాగర్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా గణనాథుల నిమజ్జనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మనోహరాబాద్‌లో పీహెచ్‌సీ ప్రారంభించడం చాలా సంతోషం

- వైద్య సేవలో దేశంలోనే తెలంగాణ నెంబర్‌స్థానం
సిఎం కెసిఆర్ కృషితోనే ఈవన్నీ సాధ్యం : తన్నీరు హరీశ్‌రావు

మెదక్,సెప్టెంబర్27 మనోహరాబాద్‌లో పీహెచ్‌సీ ప్రారంభోత్సవం చేసుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం మెదక్ జిల్లా తూప్రాన్ పర్యటనలో భాగంగా మనోహరాబాద్‌లో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ హేమలత, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మనోహరాబాద్‌లో పీహెచ్‌సీ ప్రారంభోత్సవం చేసుకోవడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. మనోహరాబాద్ మండలం చేయాలన్న దశాబ్దల కలను ముఖ్యమంత్రి కేసీఆర్ నిజం చేశారు. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిల్లో 76 శాతం డెలివరీలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయితే కేసీఆర్ కిట్ తెచ్చి డెలివరీ అయ్యాక అమ్మ ఒడి వాహనాల్లో ఇంటి దగ్గర దింపుతున్నాం. ఈ రోజు పేద ప్రజల కష్టాలు అర్థం చేసుకుని కష్టాలు తీరుస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి. ఎండాకాలంలో కూడా హల్దీ వాగు పారుతుంది అంటే కేసీఆర్ కృషివల్లే సాధ్యమైంది. తాగడానికి మంచినీళ్లు లేనటువంటి ప్రాంతంలో ఈరోజు ప్రతి ఇంటికి నీళ్లు వచ్చాయంటే కేసీఆర్ కృషి వల్లేనని చెప్పారు. మనోహరాబాద్ మండలమైంది. ఈ మండలంలో 24 గంటలు పనిచేసే పీహెచ్‌సీ ప్రారంభించుకుంటున్నాం. ఉచితంగా అన్ని రకాల పరీక్షలు, వైద్య సేవలు ఇక్కడ అందుబాటులో ప్రజలకు ఉంటాయన్నారు.ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిల్లో 76 శాతం డెలివరీలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయితే కేసీఆర్ కిట్ తెచ్చి డెలివరీ అయ్యాక అమ్మ ఒడి వాహనాల్లో ఇంటి దగ్గర దింపుతున్నాం. ఈ రోజు పేద ప్రజల కష్టాలు అర్థం చేసుకుని కష్టాలు తీరుస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి. ఎండాకాలంలో కూడా హల్దీ వాగు పారుతుంది అంటే కేసీఆర్ కృషివల్లే సాధ్యమైంది. తాగడానికి మంచినీళ్లు లేనటువంటి ప్రాంతంలో ఈరోజు ప్రతి ఇంటికి నీళ్లు వచ్చాయంటే కేసీఆర్ కృషి వల్లేనని చెప్పారు. గర్భిణీలకు చెకప్‌లు కూడా ఇక్కడ జరుగుతాయని మంత్రి తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోతే మనోహరాబాద్ మండలం అయ్యేదా..? ఇక్కడ ఇంతటి అభివృద్ధి జరిగేదా? అని మంత్రి అడిగారు.

మరికొన్ని రోజులు జైలుకే చంద్రబాబు పరిమితం

(మొదటి పేజి (తరువాయి)

ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం వద్దకు వెళ్లగా.. జస్టిస్ భట్టి ఈ పిటిషన్ పై వాదనలు వినడానికి ఒప్పుకోని సంగతి తెలిసిందే. దీంతో చంద్రబాబు తరపు న్యాయవాదులు ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేయాలని సీజేఐ వద్ద మెన్షన్ చేశారు. బుధవారం ఉదయం త్రిసభ్య ధర్మాసనంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, రెండో న్యాయమూర్తిగా జస్టిస్ ఎస్వీఎన్ భట్ ఉన్నారు. జస్టిస్ భట్ ఈ పిటిషన్ విచారణకు నిరాకరించారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా మాట్లాడుతూ... 'మై బ్రదర్ జస్టిస్ ఎస్వీఎన్ భట్టికి ఈ పిటిషన్ విచారణపై కొన్ని అంతరాలు ఉన్నాయి. మిస్టర్ హరీష్ సాల్వే మేం ఈ పిటిషన్‌ని మరో బెంచ్ కి బదిలీ చేస్తామని అన్నారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను సిద్ధార్థ లూథ్రా సీజేఐ ముందు మెన్షన్ చేశారు. తక్షణమే లిస్టింగ్ చేయాలని కోరారు. చంద్రబాబు బెయిల్ కోరుకుంటున్నారా అని సీజేఐ ప్రశ్నించారు. తాము బెయిల్ కోరుకోవడం లేదని లూథ్రా తెలిపారు. త్వరగా లిస్ట్ చేయాలన్నది తమ మొదటి అభ్యర్థన అని.. మధ్యంతర ఉపశమనం కలిగించాలని రెండో అభ్యర్థన అని లూథ్రా అన్నారు. 17ఏ అనేది కేసు మూలాల నుంచి చర్చించాల్సిన అంశం అని అన్నారు. ఎఫ్ఐఆర్ ప్రకారం చంద్రబాబును కస్టడీలో పెట్టేందుకు అవకాశం లేని కేసు ఇదని చెప్పారు. ట్రయల్ కోర్టు జడ్జిని సంయమనం పాటించాలని చెప్పలేమని అన్నారు. జెడ్ కేటగిరీ, ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ ఉన్న వ్యక్తిని ఇలా ట్రీట్ చేస్తారా అని అన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయమని సిద్ధార్థ్ లూథ్రా అన్నారు. దీంతో విచారణను 3వతేదీకి వాయిదా వేశారు. ఈ క్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో అత్యవసర విచారణకు బ్రేక్ పడింది.. ఇటీవల చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో చంద్రబాబు సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం విచారణ ప్రారంభానికి ముందు.. ద్విసభ్య బెంచ్ విచారణకు విముఖత చూపింది. పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి విముఖత చూపించారు. దీన్ని సీజేఐ వద్ద ప్రస్తావించేం దుకు చంద్రబాబు తరపున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వెళ్లారు. అర్జంట్‌గా కేసును విచారించాలని చంద్రబాబు లాయర్లు కోరినప్పటికీ ద్విసభ్య బెంచ్ మొగ్గు చూపలేదు. వరుసగా కోర్టుకు రెండ్రోజుల సెలవుల నేపథ్యంలో ఈ పిటిషన్ పైన విచారణ వచ్చే వారం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రష్యా దాడులతో నల్లసముద్రం ఉక్కిరి బిక్కిరి

కీవ,సెప్టెంబర్ 27 ఉక్రెయిన్‌లో కీలకమైన ఒడెసా ప్రాంతంపై రష్యా జరిపిన డ్రోన్ దాడులు నల్లసముద్ర ప్రాంతాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. దాడుల్లో ఓ గోదాము ధ్వంసం కాగా డజన్ల కొద్దీ ట్రక్కులు మంటల్లో చిక్కుకున్నాయి. పేలుడు పదార్థాల కారణంగా ఇద్దరు డ్రైవర్లు గాయపడ్డారు. ఈ కారణంగా ఉక్రెయిన్, రొమేనియా మధ్య ప్రయాణికుల నౌకా(ఫెర్రీ) సేవలు నిలిచిపోయినట్లు మంగళవారం ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. రష్యా దాడుల కారణంగా రొమేనియాలోని డాన్యూబ్ తీరంలోని ఇసాక్సియాలో ఫెర్రీలు నిలిచిపోయినట్లు స్థానిక సరిహద్దు పోలీసు ఒకరు వెల్లడించారు. ఈ నేపథ్యంలో డాన్యూబ్ నదీ తీరానికి ఎగువన ఉన్న రొమేనియా పట్టణం గలాటి మీదుగా ట్రాఫిక్‌ను మళ్లించినట్లు వివరించారు.

రష్యా ప్రయోగించిన మొత్తం 38 డ్రోన్లలో 26 డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం వెల్లడించింది. ఒడిసా ప్రాంతంలో ఉక్రెయిన్ ఆహార ధాన్యాల ఎగుమతికి కీలకంగా ఉన్న ఇజ్‌మైల్‌ను రష్యా దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ క్రమంలో రొమేనియా వైపు నుంచి చిత్రీకరించిన ఓ వీడియోలో ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థ సోమవారం రాత్రి రష్యా డ్రోన్లను పేల్చివేస్తున్న దృశ్యాలు కనిపించాయి. మరోపక్క రెండు నారింజ రంగు అగ్నిగోళాలు నౌకాశ్రయ సమీప ప్రాంతాన్ని పేల్చివేస్తున్నట్లు అగుపించింది. ఇంకోపక్క తాము నిర్వహించిన క్షిపణి దాడిలో మరణించాడని ఉక్రెయిన్ సోమవారం పేర్కొన్న రష్యా నౌకాదళాధికారి ఓ ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొన్నట్లు కనిపిస్తున్న మరో వీడియో ఒకటి బయటపడటం విశేషం.

కేటీఆర్‌పై సెటైరికల్ కామెంట్స్ చేసిన రేవంత్ రెడ్డి..

బీఆర్ఎస్ లేక టీఆర్ఎస్..

(మొదటి పేజి (తరువాయి)

పార్టీలో చేరడానికి అందరికీ ఆహ్వానమే.. టిక్కెట్ స్థానిక పరిస్థితులను బట్టి పార్టీ సమిష్టి నిర్ణయం తీసుకుంటుంది. బీసీలకు 34 సీట్లు ఇవ్వాలని 100 శాతం ప్రయత్నిస్తున్నాం. బీఆర్ఎస్ కంటే బీసీలకు ఎక్కువ సీట్లు ఇస్తాం. అన్ని సామాజికవర్గాల వారు మా పార్టీలో బలమైన వాదన వినిపించారు. వారి తరుపున సెంట్రల్ ఎలక్షన్ కమిటీలో నా వాదన ఉంటుంది. కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది బీసీలు పార్టీకి పీసీసీ చీఫ్‌గా పని చేసారు. ఒక్కరైనా బీఆర్ఎస్‌కు బీసీ అధ్యక్షుడు అయ్యాడా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో విడతల వారిగా అభ్యర్థుల ప్రకటన ఉంటుంది. సీఈసీ మీటింగ్ పెట్టాలని ఏఐసీసీని కోరాం. సీఈసీ మీటింగ్ తర్వాత ఫస్ట్ లిస్ట్ విడుదల అవుతుంది అని తెలిపారు.

నేడు గణెశిశ్ నిమజ్జనం..శోభాయాత్ర

(మొదటి పేజి (తరువాయి)

చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ హైదరాబాద్ లో గణెశిష్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అన్ని ఏర్పాట్లను చేస్తూ వస్తుందని గుర్తు చేశారు. గణెశిష్ విగ్రహాల శోబాయాత్ర నిర్వహించే అన్ని రహదారులలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు అడ్డం లేకుండా తొలగించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అవసరమైన ప్రాంతాలలో రహదారుల మరమ్మతులు చేపట్టడంతో పాటు 52 వేల విద్యుత్ లైట్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు త్రాగునీటిని అందించడం 34 లక్షల వాటర్ ప్యాకేట్స్ సిద్దం చేశామని, ఇందుకోసం 122 స్టాల్స్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విగ్రహాల నిమజ్జనం కోసం 125 స్టాండింగ్, 244 మొబైల్ మొత్తం 369 క్రేన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 12 కిలోమీటర్ల మేర బారికేడింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 37 హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు తో పాటు అత్యవసర వైద్య సేవల కోసం 15 హాస్పిటల్స్ లలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. శోభాయాత్ర, నిమజ్జనం జరిగే ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసేందుకు 3 వేల మంది పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరు రౌండ్ ద క్లాక్ గా విధులు నిర్వహిస్తారని వివరించారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా 33 అదనపు ట్రాన్స్ పార్మర్ లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా చూసే 68 అడుగుల ఖైరతాబాద్ గణెశిశుడి నిమజ్జనానికి కూడా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం కోసం 74 ప్రాంతాలలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, అదేవిధంగా 33 బేబీ పాండ్స్ ను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 200 మంది స్విమ్మర్లు, 5 బోట్లను కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా లో వచ్చే అసత్యపు ప్రచారాలను నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఓఆ దానకిశోర్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్ తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే గణెశిష్ నిమజ్జనం, శోభాయాత్ర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్‌టీసీ) ఆధ్వర్యంలో 535 ప్రత్యేక బస్సులు నడపనున్నారు. నిమజ్జన శోభాయాత్ర అంతటా భక్తులకు ఇబ్బందులు కలగకుండా వివిధ మార్గాల్లో ఈ బస్సులను నడపనున్నట్లు టీఎస్ఆర్‌టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని ఒక్కో డిపో నుంచి 15 నుంచి 20 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణెశిశ నిమజ్జనంలో పాల్గొనే భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సు సర్వీసులకు సంబంధించిన సహాయం కోసం ప్రయాణికులు బస్ స్టేషన్‌ను 9959226154 నంబర్‌లో, కోఠి బస్ స్టేషన్‌లో 9959226160 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు మిలాద్ నబీ సెలవు

అమరావతి,సెప్టంబర్27 ఏపీ ప్రభుత్వం మిలాద్-ఉన్-నబీ సందర్భంగా సెలవు ప్రకటించింది. ఈ నెల 28 గురువారం నాడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు డిక్లేర్ చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి మంగళవారం జారీ చేశారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినం(మిలాద్ ఉన్ నబీ పండుగ)ను పురస్కరించుకుని ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ప్రవక్త మహమ్మద్ ను విశ్వ శాంతి కోసం అల్లాహ్ నియమించారని.. అందుకే ఆ రోజున.. ఆయనను స్మరించుకుంటూ ఈద్- ఎ మిలాద్ -ఉన్ -నబీ
పండుగను జరుపుకుంటారు ముస్లిం సోదరులు. ఇటు తెలంగాణలో కూడా 28న సెలవు దినంగా ప్రకటించారు. ఇటు హైదరాబాద్‌లో మిలాద్ ఉన్ నబీతో పాటుగా వినాయక నిమజ్జనాలు ఒకే రోజు వచ్చాయి. దీంతో ముస్లిం మత పెద్దలు కీలక నిర్ణయం తీసుకున్నారు. ముస్లిం పెద్దలు ఈసారి మిలాద్ ఉన్ నబీని మరో తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. ముందు జాగ్రత్తగా మిలాదున్ నబి ర్యాలీలు రద్దు చేస్తున్నట్టు పాతబస్తీ మత పెద్దలు సౌత్ జోన్ డీసీపీతో మాట్లాడిన తర్వాత చెప్పారు. టు హిందూ సంఘాలు.. ఇటు ముస్లిం మతపెద్దలను కలిసి రిక్వెస్ట్ చేశారు. దీంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.

హైదరాబాద్‌లో ఒక్కసారిగా భారీ వర్షం.. రెడ్ అలర్ట్

హైదరాబాద్: హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఈదురుగాలులతో ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తోంది. బుధవారం మధ్యాహ్నం వరకు ఎండగా ఉండి సాయంత్రం 5 గంటల నుంచి పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోందినగరంలోని నాంపల్లి, అబిడ్స్, కోఠి, బషీర్‌బాగ్, బేగంబజార్, మాసబ్ ట్యాంక్, లక్డీకపూల్, గోషామహల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట్, పంజాగుట్ట, అఫ్జల్‌గంజ్, హబీబ్‌నగర్ సహా పలు ప్రాంతాల్లో భారవ వర్షం కురుస్తోంది. ఒక్కసారిగా వర్షం కారణంగా వినాయక నిమజ్జనాలకు వెళ్లున్న భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు.. హైదరాబాద్‌కు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

తెలంగాణ గర్వించే గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ

- మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట,సెప్టెంబర్27 తెలంగాణ గర్వించే గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో, పద్మశాలీ సంఘం నిర్వహించిన జయంతి వేడుకల్లో బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ.. ఉద్యమకారుడిగా, ప్రజా స్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా పలు పార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశాని ఆయన సేవలను కొనియాడారు. బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేశారని, తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉన్నదని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభు త్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించుకున్నామని పేర్కొన్నారు.

ఆధునిక తెలుగు సాహిత్య యుగకర్త

నేడు గుర్రం జాషువా వర్ధంతి



గుంటూరు,సెప్టెంబర్27 ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా.
గబ్బిలం రచనతో ఈశ్వరుడికి తన అంటరానితనాన్ని తెలియ చేశాడు. అలా కవత్వంమే ఆయనను అందరికీ చేరువ చేసింది. తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించి, ఆ కారణంగా అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువా; ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. ఈనాడు సంఘసంస్కర్తలకు జాషువా ఆదర్శ పురుషుడు. తెలుగు ప్రజల కవి. భాషా చంధస్సులో భావ కవి. వడగాల్పు నా జీవితమైతే వెన్నెల నా కవిత్వం అని ఆయన చెప్పారు. నిత్య జీవితంలో కాని సాహితీ జీవితంలో గాని ఎన్ని కష్టాలు ఎదురైన ధీరత్వంలో నిబ్బరంగా ఎదుర్కోవడం ఆయన విజయ సంకేతం. జాషువా 1895 సెప్టెంబర్ 28 న వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ లో జన్మించాడు.యాదవ తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందిన వారు. చదువుకోడానికి బడిలో చేరిన తరువాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు, తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు. వర్తమాన సమాజంలో సంప్రదాయ సాహిత్యం రాజ్యమేలుతున్న రోజుల్లో అనేక ప్రతికూలతలనెదుర్కొంటూ సామజిక దృక్పథంతో రచనలు చేసి నిలదొక్కుకోవడం సామాన్య విషయం ఏమీకాదు. అందులోనూ సాంఘికంగా అణిచివేతకు లోనైన దళిత వర్గానికి చెందిన వారు ఆ రోజుల్లో సాహిత్య రంగంలోకి ప్రవేశించడానికే అవకాశం లేని పరిస్థితి ఉండేది. తనకు జీవితం ఎన్నో పాఠాలు నేర్పింది అంటూ నాకు ఇద్దరు గురువులు ఉన్నారని అన్నారు. ఒకరు పేదరికం, మరొకరు కులమతభేధం. నవ్వుతూ చలోక్తులు విసురుతూ తన మీద ఎవరైనా చలోక్తులు విసిరినా ఆయన ఎంతో ఆనందించేవారు. ఒకానొక మాధుర్యం ఆయన కవిత్వంలో సరస్వతీ దేవి అనుగ్రం వల్ల లభించిదని శ్రీ విశ్వనాధ పేర్కొన్నారు. జాషువా కవితా కంఠము విలక్షణమైంది. యావన్మంది ప్రజల సుఖ సంతోషాలకోసం, ఎవరు అవమానం కాకూడదన్న లక్ష్యం కోసం జాషువా కవిత ఆక్రోశించేది. జాషువా గారు అభ్యుదయవాది. వర్గ సంఘర్షణ, ఆర్థిక వ్యత్యాసాల నిర్మూలన దోపిడి వర్గాల పై తిరుగుబాటు జాషువా గారి కావ్యాలలో నిండుగా ఉన్నాయి. దీనుల పట్ల సంఘం అణిచివేసిన వారి పట్ల సానుభూతిలో కలం కదిలించిన కవి జాషువా. అంధ విశ్వాసాలను, మత విద్వేషాలను తీవ్రంగా నిరసించారు. చిత్త శుద్ధి లేని పెత్తం దార్లను, గుత్త స్వాములను నిలదీసి ప్రశ్నించేవారు.ఆస్తి అందరిది కావాలని, కొందరికే పరిమితం కారాదని ఆయన అభిమతం. ఆయన కవితకు వస్తువులు మానవత్వం, హేతువాద, కరుణా రసం. ఒకసారి వినుకొండలో జరిగిన ఒక అవధాన సభలో ఆయన పద్యాలు చదివాడు. తక్కువ కులం వాడిని సభ లోకి ఎందుకు రానిచ్చారంటూ కొందరు ఆయనను అవమానించారు. ఆయనకు జరిగిన అవమానాలకు ఇది ఒక మచ్చు మాత్రమే.అంటరాని వాడని హిందువులు ఈసడిస్తే, క్రైస్తవుడై ఉండీ, హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నాడని క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను నిరసించారు.ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పని చేసాడు. 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పనిచేసాడు.

కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలం

- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ,సెప్టెంబర్27:సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ పాలన స్వర్ణయుగం లాంటిదని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి వారికి బాసటగా నిలిచిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వంఅన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు.మన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు, మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు.

కర్నాటకలో హామీలు అమలు ఏవీ

- కాంగ్రెస్ మోసపు మాటలు నమ్మొద్దు

- మంత్రి వేముల ప్రశాంతరెడ్డి

నిజామాబాద్,సెప్టెంబర్27 :కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు అవే హామీలను తెలంగాణలో ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మంత్రి వేమలు ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికలు సమీపించిన తరుణంలో ఆచరణయోగ్యంకాని హామీలిస్తున్న కాంగ్రెస్ నేతలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కోరారు. జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలా కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలం అయ్యిందని, బీడు భూములకు సాగునీరు అందిందని అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారన్నారు. అందరి సహకారంతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని, ఇందుకు తనను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదని అన్నారు. జాతీయ పార్టీలకు జాతీయ విధివిధానాలు లేవని, రాష్ట్రానికో విధానాన్ని అమలు చేస్తూ చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. లేవలేని స్థితిలో బీజేపీ ఉందని, ఆ పార్టీకి నాలుగైదు సీట్లు కూడా రావని అన్నారు. వచ్చిరాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆగం చేస్తున్నదని, ఆ పార్టీకి ఓటు వేసి ఆగం కావొద్దన్నారు. తుక్కుగూడ సభలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఏ మేరకు అమలు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

ఉపాధి బకాయిలపై కేంద్రానికి 50 లక్షల లేఖలు

కోల్‌కతా, సెప్టెంబర్ 27 ః కేంద్ర ప్రభుత్వం తమపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని బెంగాల్ ప్రభుత్వం మండిపడుతోంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద రాష్ట్రానికి నిధులు విడుదల చేయకుండా కేంద్రంలోని మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తుస్తోంది. కేంద్రం వైఖరిని ఎండగడుతూ వచ్చే నెలలో రాజధాని ఢిల్లీలో భారీయెత్తున నిర్వహించే ఆందోళనలో భాగంగా ప్రజలు రాసిన 50 లక్షల లేఖలను కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. ఎంజీఎన్ఆర్ఈజీఏ, గ్రామీణ ఆవాస్ యోజన కింద బెంగాల్‌కు రావాల్సిన రూ.15 వేల కోట్ల నిధులను కేంద్రం తొక్కిపెట్టిందని తృణమూల్ ఆరోపించింది.

బైజూస్‌లో మరో 5 వేల మంది ఉద్యోగుల తొలగింపు

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 27(ః ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందుల్లో చిక్కుకున్న ఎడ్యు-టెక్ స్టార్టప్ కంపెనీ బైజూస్ మరో 5,000 మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సంస్థ ఈ ఏడాదిలో ఇప్పటికే వేలాది మందిని తొలగించింది. నిర్వహణను మెరుగుపరచుకోవాలని ఇచ్చిన సలహాలను ఈ సంస్థ యాజమాన్యం పెడచెవిన పెట్టడం వల్లే ఈ పరిస్థితి దాపురించినట్లు ఇన్వెస్టర్ ప్రోసస్ ఎన్‌వీ తెలిపింది. బైజూస్ వ్యాపార, కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించడంతో గత నెలలో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ప్రత్యూష అగర్వాల్, ఇద్దరు సీనియర్ ఎగ్జిక్యూటివ్స్ రాజీనామా చేశారు.

జనవరిలో అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 27 అయోధ్య లోని రామాలయ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతు న్నాయి. డిసెంబర్ నాటికి మొదటి అంతస్తు పూర్తవుతుందని, వచ్చే ఏడాది జనవరిలో ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 20-24 మధ్య జరిగే ఈ ఉత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తారని చెప్పారు. అయితే ఇంకా తేదీ ఖరారు కాలేదని, బహుశా 22న జరుగవచ్చునని చెప్పారు. సంక్రాంతి తర్వాత ప్రతిష్ఠ ఉత్సవాలకు శ్రీకారం చుడతామని, అయితే భక్తులను మాత్రం 24 నుంచి అనుమతిస్తామని తెలిపారు. ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవానికి 10 వేల మందిని ఆహ్వానించేలా ప్రాథమిక జాబితా సిద్ధమైందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది రామనవమి రోజు సూర్యుడి కిరణాలు గర్భగుడిలోని రాముని నుదిటిపై తాకేలా ఆలయ శిఖరంలో ఉపకరణాల అమరికకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మిశ్రా తెలిపారు.

పంజాబ్ రైతుల పోరుబాట

ల్గ÷దరాబాద్, సెప్టెంబర్ 27(ఆర్ఎన్ఏ)ః పంజాబ్ రైతులు లో మరో సారి రోడెక్కనున్నారు. సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజుల పాటు రైల్ రోకోకు రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. రుణమాఫీతో పాటు, ఇటీవలి వరదల్లో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ప్రకటించాలని, ఎంఎస్‌పీకి చట్టబద్ధ హామీ కల్పించాలన్న మూడు ముఖ్యమైన డిమాండ్లతో మళ్లీ 19 రైతు సంఘాలలు ఏకమై ఆందోళనకు సిద్ధమయ్యాయ. రెండురోజుల క్రింతం జరిగిన రైతు సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ ప్రకటించారు.

పన్నూపై కెనడా హిందూ సంఘాల ఆగ్రహం



ఒట్టావా: ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నాను కెనడాలో అడుగుపెట్టకుండా నిషేధం విధించాలని హిందూ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. హిందువులపై విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్న నేపథ్యంలో కెనడా హిందూ ఫోరం ఈ మేరకు ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్‌కు విజ్ఞప్తి చేసింది.గురుపత్వంత్ సింగ్ పన్నూ అమెరికాకు చెందిన సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ అధినేత. సిక్కులకు ప్రత్యేక దేశం కావాలనేది ఈ సంస్థ ఆశయం. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దిప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుపై కూడా పన్నూ ఇప్పటికే పలు ప్రకటనలు కూడా చేశాడు. ఈ క్రమంలో హిందువుల పట్ల ఆయన విద్వేషాన్ని చిమ్మే ప్రయత్నం చేస్తున్నాడు. దీంతో పన్నూపై కెనడాలో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఖలిస్థానీ ఉగ్రవాది హర్దిప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత ప్రమేయం ఉందని కెనడా ఆరోపించడంతో వివాదం చెలరేగింది. ఇరు దేశాలు ఆంక్షల దిశగా చర్యలు తీసుకున్నాయి. కెనడా, యూకే, అమెరికా సహా విదేశాల్లో ఉన్న 18 మంది ఖలిస్థానీ నాయకులను ఉగ్రవాదులుగా భారత్ ప్రకటించింది. ఇండియాలో వారి ఆస్తులను జప్తు చేసింది. ఈ జాబితాలో గురుపత్వంత్ సింగ్ పన్నూ కూడా ఒకరు.కెనడాలో హిందువులు దేశం విడిచి వెళ్లాలని గురుపత్వంత్ సింగ్ పన్నూ ఇటీవల వివాదాస్పద ప్రకటనలు జారీ చేశాడు. ఖలిస్థానీ మద్దతుదారులకే కెనడాలో స్థానం ఉందంటూ మాట్లాడారు. దీంతో అక్కడి హిందూ సంఘాలు ఆయనపై నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

మణిపూర్‌లో వెలుగు చూసిన మరో దారుణం

ఇంఫాల్,సెప్టెంబర్ 27ః మణిపూర్‌లో మరో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. మూడు నెలల క్రితం కనిపించకుండా పోయిన మైతీ వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు హత్యకు గురయ్యారు. వారి మృతదేహాల ఫొటోలు ప్రసుత్తం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో రాష్ట్రంలో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైరల్ అవుతున్న రెండు ఫొటోల్లో ఒకదానిలో మిస్సయిన ఇద్దరు విద్యార్థులను అటవీ ప్రాంతంలో బంధించి, వారి వెనుక ఇద్దరు సాయుధ వ్యక్తులు నిలబడి ఉండగా, మరో ఫొటోలో వారిని హత్య చేసిన అనంతరం మృతదేహాలను చెట్ల మధ్య పొదల్లో పడవేసినట్టు కనిపిస్తున్నది. ఇద్దరు విద్యార్థులను కిడ్నాప్ చేసి హత్య చేసినట్టు తెలుస్తోంది. .
పదిహేడేళ్ల హిజమ్ లింతో ఇంగంబి, 20 ఏండ్ల పిజమ్ హెమ్జిత్ జూలై 6 నుంచి కనిపించకుండా పోయారు. బిష్ణుపూర్, చురాచంద్‌పూర్ జిల్లాల మధ్య వీరిని కిడ్నాప్ చేసినట్టు సీసీ ఫుటేజీ ద్వారా తెలుస్తోందని పోలీసులు అప్పట్లో వెల్లడించారు. చురాచంద్‌పూర్ జిల్లాలోని లంబన్ సమీపంలో ఇద్దరి సెల్‌ఫోన్లు చివరిసారిగా ట్రేస్ అయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులు మిస్సయి నెలలు గడిచినా, పోలీసులు ఈ కేసును ఇప్పటి వరకు చేధించలేదు. మరోవైపు, వి÷ద్యార్థుల మృతదేహాల ఫొటోలు బయటకు రావడంతో రాష్ట్రంలో మరోసారి ఆందోళనలు రేగాయి. ఇంఫాల్‌లో వందలాది మంది విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డగించారు. లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగించారు. 45 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మణిపూర్ ప్రభుత్వం మళ్లీ మొబైల్ ఇంటర్నెట్ సేవలపై నిషేధం విధించింది. అక్టోబర్ 1(ఆదివారం) వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తాజా పరిస్థితులతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం: ఎమ్మెల్యే

యాదాద్రి,సెప్టెంబర్27:తెలంగాణలో రైతులకు అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతును రాజును చేయడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. దేశానికే అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. ఇది కేసీఆర్ దక్షతకు నిదర్శమన్నారు. రైతులకు రెండు దఫాలుగా రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.
బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్‌లో కార్యకర్తల మోహం కూడా తెలియని నాయకులు ఓట్ల కోసం తిరుగుతున్నారని విమర్శించారు. ఇక్కడ జరిగే అభివృద్ధి కార్యక్రమాలను చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

కాంగ్రెస్ గ్యారెంటీ హామీలతో మోసం

- పేదలకు గూడు కల్పించేందుకు డబుల్ ఇళ్లు

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

ఆర్మూర్,సెప్టెంబర్27: కాంగ్రెస్ ఇస్తున్న గ్యారెంటీ హామీలకు వారంటీ ఏమీ లేదని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారెంటీ హామీలంటూ ఆ పార్టీ నేతలు చెబుతున్న మాయ మాటలకు మోసపోవద్దని సూచించారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్‌కు పేదలు గుర్తొచ్చారని విమర్శించారు. 60 ఏళ్ల పాలనలో ఇలాంటి గ్యారెంటీ హామీలకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.
పొరుగున్న ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన కర్ణాటకలోనూ తెలంగాణ లాంటి పథకాలను లేవని స్పష్టం చేశారు. తొమ్మిదిన్నరేళ్లలోనే అద్భుత పాలన అందిస్తున్న కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇళ్లతో పేదలకు గూడు కల్పించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధి, మరిన్ని సంక్షేమ పథకాలు సాధ్యమని స్పష్టం చేశారు. పేదలకు గూడు కల్పన కోసం నియోజకవర్గంలో ఇప్పటికే నిధులు వెచ్చించినట్లు చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. ఈ గృహలక్ష్మి సాయానికి కూడా మరో రూ.500 కోట్ల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. గ్యారెంటీ కార్డులంటూ కొంతమంది వస్తున్నారని విమర్శించారు. వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించాలన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ 58, 59 జీవోలను, డబుల్ బెడ్‌రూం ఇళ్లను, గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని వివరించారు.

తన్నీరు సభలో.. ఆశ అంగన్ వాడి వర్కర్ల కన్నీరు...

- సమ్మెపై మంత్రి హామీ లేకపోవడంతో అంగన్ వాడిల రచ్చ రచ్చ

- బిత్తర పోయిన పోలీసులు

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 27 జనవాహిని ప్రతినిధి :- గత కొన్ని రోజులుగా జీతాలు పెంచాలని ఆశ వర్కర్లు అంగన్ వాడి టీచర్లు హెల్పర్లు సమ్మె చేయడంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు జీతాల పెంపు పై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో తాండూర్ లో జరిగిన బహిరంగ సభలో వారు రచ్చ రచ్చ చేశారు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు భూగర్భ వనరుల పౌర సంబంధాల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేసిన శంకుస్థాపన చేసిన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతుండగా ఒక్కసారిగా సభ మధ్య నుంచి ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు హెల్పర్లు మంత్రి ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు అతను కొన్ని రోజులుగా జీతాలు పెంచాలని తామంతా సమ్మె చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు తమ జీతాల పెంపు పై రాష్ట్ర ప్రభుత్వం తరపున స్పష్టమైన హామీ ఇవ్వాలని వారంతా మంత్రి హరీష్ రావు ప్రసంగాన్ని పదేపదే అడ్డుకుంటూ రచ్చ రచ్చ చేశారు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంత్రి ప్రసంగిస్తున్న వేదిక దగ్గరకు వెళ్లడానికి ప్రయత్నం చేశారు పోలీసులు వారిని అడ్డుకొని అక్కడ నుంచి తరలించే ప్రయత్నం చేశారు తమ జీవితాల సమస్యపై తాడోపేడో తేల్చింది ఇక్కడ నుంచి కదిలేది లేదని వారంతా ఆందోళనకు దిగారు కాగా ఇద్దరు మంత్రులు తాండూరు పర్యటనకు వస్తున్నప్పుడు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడంలో విఫలమైనట్లు కనిపిస్తుంది మండల స్థాయిలో ఆశ అంగన్వాడి వర్కర్లు గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.. అధికార పార్టీకి చెందిన ఏ పార్టీ వారైనా సరే వారిని అడ్డుకొని నిరసన వ్యక్తం చేస్తున్నారు అయితే తాండూర్ పర్యటనలో మంత్రులు ఉన్నప్పుడు పోలీసులు వారిపై నిఘా పెట్టి అడ్డుకోవడంలో విఫలమయ్యారు ఒక పథకం ప్రకారం ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు వేదికకు దగ్గరగా కూర్చుని నిరసన వ్యక్తం చేసిన పోలీసులు గుర్తించలేకపోయారు ఈ విషయమై మంత్రి హరీష్ రావు స్పందిస్తూ ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు హెల్పర్లు సమన్వయంతో ఉండాలని కోరారు కేంద్ర ప్రభుత్వం వారి జీతాలు పెంచకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే వారి జీతాలను పెంచినట్లు ఆయన గుర్తు చేశారు త్వరలోనే పిఆర్సి వస్తుందని జీతాలు పెరుగుతాయని ఈ సందర్భంగా ఆయన వారికి విజ్ఞప్తి చేశారు ఒక పథకం ప్రకారం సిపిఎం పార్టీ రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తుందని ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు హెల్పర్లు వారి భ్రమలో పడవద్దని మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు కాగా మంత్రి ప్రసంగిస్తున్న సభలోకి ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఎలా వచ్చారు అనే విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఒక డీసీఎం లో వారు తాండూరు చేరుకొని మంత్రి సభలో హంగామా సృష్టించినట్లు గుర్తించిన పోలీసులు డీసీఎం డ్రైవర్ నీ అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది సభ అనంతరం తిరుగు ప్రయాణంలో ఎంత సమ్మె చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని వారు కన్నీరు పెట్టుకొని ఆవేదన వ్యక్తం చేయడం కనిపించింది

తెలంగాణకు మోడీ రాగానే నిలదీయండి...!!

- గుజరాత్ లో అంగన్ వాడి నెలసరి జీతం ఆరు వెయి లే..
- తెలంగాణపై వివక్షలో కాంగ్రెస్ ఏ-1 బిజెపి ఏ-2
- 50 కోట్లతో తాండూర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం....
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 27 జనవాహిని ప్రతినిధి :- భారత ప్రధాని నరేంద్ర మోడీ త్వరలోనే

తెలంగాణలో పర్యటించనున్నారని అంగన్వాడి ఆశ వర్కర్ల జీతభత్యాల పెంపుపై ప్రధాని నరేంద్ర మోడీని నిలదీయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్వాడి ఆశ వర్కర్ల జీతాలు పెంచిన విషయమై గుర్తు చేశారు ప్రధాని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లకు 6000 జీతం మాత్రమే చెల్లిస్తున్నారని తమ రాష్ట్రంలో అంతకంటే రెట్టింపు జీతం అందిస్తున్నామని అన్నారుతాండూర్ నియోజకవర్గ పర్యటన లో భాగంగా ఈరోజు మంత్రి పట్నం మహేందర్ రెడ్డి , ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తో కలసి 50 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ:రెండో సారి పైలట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే కాబోతున్నారు.రోహిత్ రెడ్డి సూచన మేరకు 25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే నర్సింగ్ కాలేజీకి శంఖుస్థాపన చేసుకున్నామని మంత్రి హరీష్ రావు అన్నారుమరో పది కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్ ల శంఖుస్తాపన చేశామని తెలియజేశారుఇటు పక్క చించోలి అటు పక్క సేడం ఉన్నాయి వేరే రాష్ట్రాల్లో ఉన్న ఆ రెండు పట్టణాలలో అభివృద్ధి చూడండి.. ఇక్కడ అభివృద్ధి చూడండి. ఇక్కడ పెన్షన్ చూడండి.. అక్కడ పెన్షన్ చూడండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారుఅంగన్ వాడి, ఆశా వర్కర్ల జీతాలు కర్ణాటకలో కన్నా మన దగ్గర ఎక్కువగా ఉన్నాయని అన్నారుపీఎం సొంతరాష్ట్రం గుజరాత్ లో అంగన్ వాడీల జీతం 6 వేలు.. మన దగ్గర రెండు రెట్లు ఎక్కువగా ఉన్నాయని అన్నారు

.అంగన్ వాడీ ఆశా వర్కర్లను సిపిఐ నాయకులు రెచ్చ గొడుతున్నారు. వాళ్ళ కోసం మోసపోవద్దు అని అంగన్వాడి ఆశ వర్కర్లకు విజ్ఞప్తి చేశారుత్వరలో పి ఆర్ సి నోటిఫికేషన్ వస్తుంది. మళ్ళీ అందరి జీతాలు

పెరుగుతాయి అని వివరించారుకేసీఆర్ మనసును ప్రేమతో గెలవాలి పోరాటంతో కాదు అని వివరించారుమోడీ త్వరలో తెలంగాణ వస్తున్నారు. అంగన్ వాడి, ఆశా వర్కర్లు కలిసి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జీతాలు ఎందుకు పెంచడం లేదని నిలదీయాలని అన్నారుతెలంగాణపై వివక్ష లో %ూ%1 కాంగ్రెస్ అయితే %ూ%2 బీజేపీ అని ఆయన వ్యంగ్యంగా అన్నారు.ఆ రెండు పార్టీలు ఏం చేసినా మళ్ళీ గెలిచేది, హ్యాట్రిక్ కొట్టేది బీ ఆర్ ఎస్, కేసీఆర్ యే అని అన్నారుఅప్పటి తాండూర్ ఎలా ఉంది ఇప్పటి తాండూర్ ఎలా ఉంది అని ప్రజలను ప్రశ్నించారు రాష్ట్ర భూగర్భ వనరులు పౌర సంబంధాల శాఖ మంత్రి
మహేందర్ రెడ్డి అండతో రోహిత్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని ఆయన జోష్యం చెప్పారు కేంద్ర ప్రభుత్వం మొన్న కేంద్రీయ విద్యాలయాలు ప్రకటిస్తే ఒక్కటి కూడా తెలంగాణ కు ఇవ్వలేదు అని ఆయన విమర్శించారుకేంద్రమంత్రి కిషన్ రెడ్డి దీనికి బాధ్యత వహించాలని అన్నారుకేంద్రీయ విద్యాలయం కూడా ఇవ్వని ప్రధాని మోడీ ఏం చెప్పేందుకు తెలంగాణ వస్తున్నారని ఆయన ప్రశ్నించారుకోటిపల్లి రిజర్వాయర్ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు కార్పొరేషన్ చైర్మన్లు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఏ ఎల్ పి గనిని సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్

పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవడానికి తగిన చర్య లను తీసుకోవాలని డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ ఎన్ వి కె శ్రీనివాస్ అన్నారు.బుధవారము ఆయన అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిని సందర్శించారు. వారికి జీ ఎం ఏ పి ఏ శ్రీ కె. వెంకటేశ్వర్లు, ఆర్జీ-3 జీ ఎం శ్రీ ఎన్. సుధాకర రావు స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవ డానికి భవిష్యత్తులో ఏ విధమైన చర్య లను చేపట్టాలన్న అంశంపై చర్చించారు. ఆ తరువాత గని లోపలికి వెళ్లి లాంగ్ వాల్ పనులు, డెవలప్మెంట్ ఏరియాలను సందర్శించి పరిశీలించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు కే నాగేశ్వరరావు, కే రాజేందర్, ఏరియా సర్వే అధికారి జైనుల బద్దీన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ. రఘురాం, సివిల్ డిజిఎం పద్మరాజు, ఎస్ ఓ యం జనార్ధన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ లక్ష్మీనారాయణ లతోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

108 నైవేద్యాలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డైరెక్టర్(ఆపరేషన్స్)

పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- ఆర్జీ-3 %ఉ% ఏ. పి.ఏ ఏరియా అధికారుల ఆధ్వర్యంలో సి.ఎన్.సి.ఓ.ఏ క్లబ్ లో మొదటిసారిగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారము డైరెక్టర్(ఆపరేషన్స్) ఎన్. వి. కె. శ్రీనివాస్ వారి సతీమణి శ్రీమతి కళ్యాణి శ్రీనివాస్ లు గణనాథునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి 108 రకాల నైవేద్యాలను సమర్పించారు.ఈ పూజా కార్యక్రమాలలో ఆర్జీ-3 జీ.ఎం. ఎన్.సుధాకర రావు వారి సతీమణి అలివేణి, ఏ.పి.ఏ జీ.ఎం. కే .వెంకటేశ్వర్లు వారి సతీమణి విజయలక్ష్మితో పాటు క్లబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అక్టోబర్ 4న ఓటరు తుది జాబితా

జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 27 జనవాహిని ప్రతినిధి :- వికారాబాద్ నియోజకవర్గంలో స్పష్టమైన ఓటర్ జాబితాను రూపొందించేందుకు ఇప్పటి వరకు సేకరించిన ఫారం 6,7.8 లకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను పోలింగ్ కేంద్రాల వారిగా పరిశీలించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులతో ఏర్పాటు చేసిన ద
సమావేశంలో అయన మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనల ప్రకారం నేటి వరకు 6,7,8 ఫారంలకు సంబంధించిన దరహాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తి అయ్యిందని, అక్టోబర్ 4వ తేది నాడు తుది ఓటరు జాబితా జారి అవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చెసుకున్న వారందరి వివరాలను క్షేత్రస్థాయిలో విచారించి కొత్తగా ఓటర్ల నమోదు, తొలగింపులు మార్పులు చేర్పులు చేయడం ఆన్ లైన్ లో పొందుపరచడం జరిగిందని ఆయన తెలియజేశారు. రూపొందించిన ఓటర్ జాబితాను పరిశీలించుకోవాలని సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆయన సూచించారు.ఈ సమావేశంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలక్షన్ డి టి వీరేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తిదాత బాపూజీ కొండ లక్ష్మణ్

నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు



వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 27 జనవాహిని ప్రతినిధి :- తెలంగాణ తొలి మలి దశలో పోరాటం సలిపిన ఉద్యమ స్ఫూర్తి దాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్, మాజీ విద్యా మౌలిక సదుపాయాల చైర్మన్ నాగేంద్ర గౌడ్, ఎంపీపీ చంద్రకళ, పద్మశాలి సంఘం ప్రతినిధులు ఇతర నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర ఉద్యమాలతో పాటు, నిజాం సర్కార్ పాలకు వ్యతిరేకంగా, తెలంగాణ తొలి మలిదశలో ప్రజలను సమీకరించి ఉద్యమించిన నాయకులు అని అన్నారు. ఉద్యమాలు చేస్తున్న నేపథ్యంలో తాను స్వయంగా ఉద్యమాల్లో పాల్గొంటూనే న్యాయవాదిగా ప్రజలకు తన వంతు సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని కలెక్టర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న క్రమంలో తన ఇల్లు జలదృశ్యమును వేదికగా చేసి తన స్వంత ఆస్తులను దార పోసిన త్యాగ ధనుడు బాపూజీ అని కలెక్టర్ అభివర్ణించారు. బాపూజీ కలలను సహకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధులు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. భారతదేశం లో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దశలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పనులను కుల మతాలకు అతీతంగా పటిష్టపరుచుకోవలసిన అవసరం మనపై ఉందని ఆయన అన్నారు.సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సుస్థిరంగా ఉండగలుగుతామని ఆయన అన్నారు. సమావేశంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కోసం వచ్చిన ప్రతిపాదనపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. రానున్న రోజుల్లో మహనీయుల

విగ్రహాలను ప్రతిష్టాపించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్,గిరిజన అభివృద్ధి కొటాజి, ధరూరు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు విజయ్, స్థానిక నాయకులు బి.కృష్ణయ్య లతో పాటు పద్మశాలి సంఘం నాయకులు డాక్టర్ వీరయ్య, కే.బాలకృష్ణయ్య, తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సి.నారాయణరెడ్డి కొనియా డారు.బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎస్ఐ ని పరామర్శించిన ఎస్పీ

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 27 జనవాహిని ప్రతినిధి :- జిల్లా శిక్షణ కేంద్రం (డిటిసి) లో విధులు నిర్వహించే యాదయ్య సబ్ ఇన్స్పెక్టర్ ఇటీవల తాండూర్ లో బందోబస్త్ విధులు నిర్వహించి ఇంటికి (వికారాబాద్)వచ్చె క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగి గాయాలు అవ్వగా నేడు జిల్లా ఎస్పీ కోటి రెడ్డి యాదయ్య కి ఇంటికి వెళ్లి యాదయ్య తో మాట్లాడి యాదయ్య కి అండగా ఉంటాం అని భరోసా కల్పించి ఆయన ఆరోగ్యం గురించి తెల్సుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్ , డీటీసీ డిఎస్పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

ఎస్పీ ఆఫీసులో ఘనంగా బాపూజీ కొండ లక్ష్మణ్ జయంతి వేడుకలు

. వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 27 జనవాహిని ప్రతినిధి :- జిల్లా పోలీస్ కార్యాలయములో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి వేడుకలను ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్.పి .కోటి రెడ్డి కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచిన, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసినారని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస రావు ,డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్ ,ఏఓ జ్యోతిర్మణి, , జిల్లా సైబర్ సెక్యూరిటి బ్యూరో డిఎస్పి హనుమంత్ రావు , డిటిసి డిఎస్పి విజయ్ కుమార్ డి ఎస్ బి, ఇన్స్పెక్టర్ డివిపి రాజు పి సి ఆర్, ఇన్స్పెక్టర్ ప్రమీల , ఐటీసీటి ఇన్స్పెక్టర్ రవి వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీను ఎస్సై లు, డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

అట్టహాసంగా మార్కెట్ కమిటి ప్రమాణ స్వీకారం మంత్రి హరీష్ రావు సమక్షంలో కొలువు దీరిన పాలకవర్గం

తాండూరు,జనవాహిణి ప్రతినిధి :- తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది.బుధవారం తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని విలియమూన్ గ్రౌండ్ లో ప్రగతి ప్రస్థాన సభ జరిగింది.

మణుగూరు సీఐ ఆకస్మిక బదిలీ.....!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- అతి తక్కువ కాలంలోనే పోలీసింగ్ అంటే ఎలా ఉండాలని తెలియపరిచి అందరి మన్ననలు పొందిన మణుగూరు సిఐ బాలాజీ వరప్రసాద్ రావు నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన వ్యక్తి అలాంటి వ్యక్తిని అధికారులు బదిలీ చేయడం పట్ల మణుగూరులోని అన్ని వర్గాల నుంచి ఆవేదన మరియు ఆశ్చర్యం నెలకొంది. మణుగూరు సిఐ ఆకస్మిక బదిలీ వెనుక ఎవరి అస్తం ఉందన్న విషయంపై చర్చలు సాగుతున్నాయి.మంచిగా పని చేసే అధికారిని ఆకస్మికంగా బదిలీ చేయడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన 165 కుటుంబాలు

మాజీ ఎమ్మెల్యే పాయం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పగిడేరు గ్రామ పంచాయతీ గ్రామస్తులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగుంపు గ్రామాలకు చెందిన165 కుటుంబాలు సర్పంచ్ తాటి సావిత్రి, మాజీ సర్పంచ్ తాటి బిక్షం అధ్యక్షతన పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో పగిడేరు పంచాయతీకి నేను చేసిన అభివృద్ధి తప్ప ఏమీ చేయలేదు.పోడు భూములకు సంబంధించి తూతూ మంత్రంగా పట్టాలు పంపిణీ చేశారు పోడు భూములకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పోడు రైతుకి పట్టాలిపిచ్చే బాధ్యత నేను తీసుకుంటాను అన్నారు.ముఖ్యంగా డ్రైనేజ్, సీసీ రోడ్లు, సరిగ్గా లేక దోమలు ఎక్కువవై ప్రజలు,మలేరియా డెంగ్యూ జ్వారాల తో తీవ్ర ఇబ్బందీ ఎదురుకుంటున్నరు.అధికార బీఆర్ఎస్ పార్టీ పంచాయతీలకి నిధులు మంజూరు చేయని కారణం చేత అభివృద్ధికి నోచుకోని పగిడేరు పంచాయతీ. నామమాత్రం గా మిషన్ భగీరథ పైప్ లైన్స్ మంచి నీటి సమస్య, తీవ్రంగా ఉంది.పూరి గుడిసెలు, రేకుల షెడ్డు వేసుకొని ఉంటున్నారు,వర్షా కాలంలో ఇండ్లోలోకి నీరు చేరి తీవ్ర అవస్థలు పడుతున్నారు అయినా ప్రభుత్వనికి చీమ కుట్టినట్లు కూడ లేదు పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం నేటి వరకు ఒక్కటి కూడా ఇవ్వలేదు.మూడు పదవులు ఉన్న ఎమ్మెల్యే అయన అనుచరులు భూ కబ్జాలు,ఇసుక అక్రమ దందా,ఎవరైనా అడిగితే కేసులు పెట్టీ జైలకు పంపుతున్నారు.అధికార బిఆర్ఎస్ పార్టీ ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది.ఇంకో రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం

లోకి వస్తుంది. మీ అందరికి న్యాయం చేస్తా అని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం వైస్ ఎంపీపీ కరివేదా వెంకటేశ్వ రరావు, ఉప సర్పంచులు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, విరంకి వెంకట్రావు గౌడ్, తరుణ్ రెడ్డి, వార్డ్ మెంబర్లు పూనెం చిరంజీవి, వజ్జా కమల, నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, ఎంకేఎం రాజు, పాతూరి వెంకన్న, పాల్వంచ రాములు, కటుకూరు శ్రీనివాసరావు, బల్లెం సురేష్, లోడిగా సత్యనారాయణ, కుంజా రంగయ్య, వాగబోయిన ఈశ్వర్, కణితి పగిడయ్య, కారం నాగేంద్రబాబు,కోడి అశోక్ యాదవ్, కుంజా సారయ్య, ముల్క నరేష్, సోడే చంద్రయ్య, బూర్గుల సైదులు, ధామళ్ళ సురేష్, ధామళ్ళకాంతయ్య, చీమల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో కేటగిరి వేతనం అమలు చేయాలి

- సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఒకటో కేటగిరి వేతనం అమలు చేయాలి. చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు కల్పించాలి.
- ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఒకటో కేటగిరి వేతనం అమలు చేయాల ని,ఇతర చట్టబద్ధ ,హక్కులు, సౌకర్యాలు కల్పించాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, పిఎస్సిడ బ్ల్యయూ - ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారి ఆందోళన పిలుపులో భాగంగా మంగళవారం సింగరేణి సివిల్ టు సూపర్వైజర్ కు కాంట్రాక్ట్ కార్మికులతో సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో వివిధ డిపార్ట్మెంట్ లలో సుమారు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని,అనేక డిపార్ట్మెంట్ లలో నేటికీ సీఎంపిఎఫ్,బోనస్,కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు.ఒక పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే వేతనంతో సుమారు 8 మంది కాంట్రాక్టు కార్మికులను నియమించుకొని వారికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా వెట్టి చాకిరి చేయించుకుంటూ వారి శ్రమ దోపిడీ వలన వస్తున్న లాభాలను సింగరేణి యాజమాన్యం లాభాలుగా ప్రకటించుకుంటూ వారికి లాభాల వాటా కూడా చెల్లించడం లేదని విమర్శించారు.గత సంవత్సరం సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులందరూ 18 రోజులు సమ్మె చేస్తే, అనేక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సింగరేణి యాజమాన్యం సంవత్సరం కావస్తున్నా ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు.ఈ స్థితిలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపు,ఇతర చట్టబద్ధ హక్కులు,సౌకర్యాల అమలుకై మరో పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,ఇతర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన దశల వారి ఆందోళనలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేణు,నరసింహారావు,వెంకటేశ్వర్లు శ్రీను,చారి, సురేష్,నరేష్, సూరిబాబు,రామచంద్రయ్య,అమ్ములమ్మ,సూరమ్ ,మంగమ్మ,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

గవర్నర్ల తీరు మారేదెప్పుడు ?

మన దేశంలో గవర్నర్ వ్యవస్థ ఎప్పుడూ వివాదమే. రాష్ట్రాల వ్యవహారాల్లో వేలు పెట్టడం..విపక్ష పార్టీలు అధికారంలో ఉంటే ఇబ్బంది పెట్టడం చూస్తూనే ఉన్నాం. ఇందుకు బిజెపియేతర పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న వివాదాస్పద వ్యవహారాల్లే నిదర్శనం. ఇలా వ్యవహరించడం కొత్తేమీ కాదు. ఏదో ఒక రాష్ట్రం లో గవర్నర్లు తరచూ వివాదాల్లో చిక్కుకోవటం లేదా వివాదాలకు కేంద్ర బిందువులుగా మారడం చూస్తూనే ఉన్నాం. కేరళ,బెంగాల్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో ఇలాగే జరుగుతోంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో రాజకీయంగా విభేదిస్తున్న కేరళ, తమిళనాడు, తెలంగాణ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో గవర్నర్లకు ప్రభుత్వాలకు మధ్య సత్సంబంధాలు లేవన్న విషయం తెలిసిందే. తమిళనాడులో అనేక విషయాల్లో అక్కడి గవర్నర్ ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూనే ఉన్నారు. గతంలో గవర్నర్లుగా ఉన్నవారు ప్రజాస్వామ్య రాజకీయాల్లో అనుభవం ఉన్నవారు ఉండేవారు. వారికి రాజ్యాంగం గురించి అవగాహన ఉండడం లేదా న్యాయ సలహాలు తీసుకుని హుందాగా నడచుకొనేవారు. ఎవరి పరిమితికి లోబడి వారు నడుచుకొనేవారు. అప్పుడు రాజకీయంగా పెద్దగా ఏ సమస్యా రాలేదు. అయితే 1980 తర్వాత గవర్నర్ల నియామకం విచక్షణారహితమై పూర్తిగా రాజకీయ రంగు పులుముకున్నది. అందుకు తగినట్టే ఉన్నది గవర్నర్ల నడవడిక కూడా



మారింది. ఇది రామ్‌లాల్ విషయంలో పరాకాష్ఠకు చేరింది. అప్పట్లో ఉమ్మడి ఎపికి సిఎంగా ఉన్న ఎన్టీరామారావును పదవీచ్యుతుడిని చేయడంతో రాష్ట్రప్రభుత్వాలను కూలదోసే ప్రక్రియ పరాకాష్టకు చేరింది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వాలను ఏదో కారణంతో కూలదోయడం అలవాటుగా ఉండేది. ఇక తెలంగాణ విషయానికి వస్తే..తమిళసై గవర్నర్‌గా వచ్చిన నాటి నుంచి అన్నీ వివాదాలే. సహజంగానే ఆమె తమిళనాడు బిజెపికి చెందిన పార్టీ నాయకురాలు. అందుకే కావచ్చు ఏదో ఒక విషయంలో గిల్లికజ్జాలు పెడుతూనే ఉన్నారు. తాజాగా మండలి భ్యుల నియామక విషయంలో గవర్నర్ చర్య వివాదాస్పదమైంది. కేబినేట్ నిర్ణయాన్ని కూడా తోసిపుచ్చిన తీరు దారుణం. ఇదొక్కటే కాదు గతకొంతకాలంగా అనేక బిల్లుల వ్యవహారంలో కూడా గవర్నర్ ఘర్షణ వైఖరినే అవలంబిస్తూ వచ్చారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపటంలో కానీ, రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరంగా గవర్నర్ ఆమోదం కోసం పంపే సాధారణ ప్రతిపాదనలను ఆమోదించటంలో తమిళసై పక్కన పెడుతూ వచ్చారు. ఇలా రాజ్‌భవన్ నుంచి అనేక అవరోధాలు ఎదురుకావడం తెలంగాణలో సాధారణం అయ్యాయి. గతంలో నరసింహన్ గవర్నర్‌గా ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ మంచి సయోధ్య ఉండేది.బిజెపి పార్టీ తరపున క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న తమిళ సైని తెలంగాణ గవర్నర్‌గా నియచించారు. దీంతో ఆమె వ్యవహారాలన్నీ రాజకీయంగానే ఉంటూ వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటా కింద కౌన్సిల్ సభ్యులుగా నియామకానికి ఇద్దరి పేర్లను సిఫారసు చేస్తే గవర్నర్ ఆ పేర్లను తిరస్కరించడం అన్నద ఇ ఈ వ్యవహారంలో పరాకాష్టగా చెప్పకోవాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమంటే గవర్నర్ లేవదీసిన అభ్యంతరాలు రాజ్యాంగపరమైనవి కాకుండా రాజకీయ అభ్యంతరాలుగా కనిపిస్తున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 71(5) ప్రకారం గవర్నర్ కౌన్సిల్‌కు నియమించే వారు సాహిత్యం, సైన్స్, కళలు, సహకార రంగం, సంఘసేవలో ప్రవీణులై ఉండాలి. ఈ నిబంధన ప్రకారం ప్రభుత్వం రెండు పేర్లను సామాజిక సేవ చేసినవారుగా గుర్తించి గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ వారిద్దరినీ రాజకీయ నేపథ్యం ఉన్నవారిగా గుర్తించి తిరస్కరించారు. రాజకీయాలతో సంబంధం లేని వారిని మాత్రమే పరిశీలిం చాలని కూడా ఆదేశించారు. రాజకీయంలో ఉన్నవారు సంఘసేవ చేయడం లేదా? తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన వారిని కానీ, ఉద్యమానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకరించిన వారిది సంఘసేవ కాదా అధికార బిఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. గవర్నర్ అసలు రాజకీయం చేస్తున్నారని మంత్రులు ఇప్పటికే విరుచుకుపడ్డారు. రాజ్యసభకు కూడా రాజకీయ నేపథ్యం ఉన్నవారిని ఎప్పటి నుంచో నియమిస్తున్నారు. ప్రస్తుతం రాజ్య భలో నామినేటెడ్ కేటగిరీలో 10 మంది ఉన్నా రు. అందులో అయిదుగురు బీజేపీకి చెందినవారే.

దీనికి రాష్ట్రపతిని నిలదీయాలా లేక సిఫారసు చేసిన మోదీ ప్రభుత్వాన్ని నిలదీయాలా అన్న ప్రశ్నలు వచ్చాయి. నిజానికి అసహజ పరిస్థితులు ఎదురైతే తప్ప రాజ్యాంగబద్ధ ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టించటం సరికాదు. గవర్నర్ చర్య రాజ్యాంగస్ఫూర్తికి భిన్నంగా ఉందనటంలో ఎలాంటి సందేహం లేదు. రాజ్యాంగాన్ని రక్షిస్తానని ప్రమాణం చేసినవారే దాని ఉల్లంఘిస్తే, ప్రజాస్వామ్య పక్రియకు అర్థమేమిటని తమిళనాడు సిఎం స్టాలిన్ గట్టిగానే నిలదీసారు. తమ రాష్ట్రానికి ఈ గవర్నర్ రవి వద్దంటూ పోరాడారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ బెంగాల్ గవర్నర్‌గా ఉన్న కాలంలో ఇలాంటి గిల్లి కజ్జాలే సాగాయి. మన రాజ్యాంగం గవర్నర్‌కు కొన్ని సందర్భాల్లో విచక్షణాధికారాలు కట్టబెట్టింది.మొత్తంగా గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలన్న డిమాండ్ ఇప్పుడు సర్వత్రా వస్తోంది. నిజానికి దీనివల్ల దేశానికి పెద్దగా ఉపయోగమేమీ లేదు. ఇటీవలి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎన్నో అంశాలను చర్చిస్తారని అనుకున్నారు. ఇలా గవర్నర్ వ్యవస్థ ఎత్తివేత గురించి చర్చించి వుంటే మోడీకి అన్ని పార్టీలు మద్దతు పలికేవి.

సైబరాబాద్ పరిధిలో ప్రశాంతంగా నిమజ్జనం

- భారీగా ఏర్పాట్లు చేసిన పోలీసులు

-ఏర్పాట్లను అధికారులతో కలసి పరిశీలించిన సిపి

హైదరాబాద్,సెప్టెంబర్2 సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణెశిష్ నవరాత్రి ఉత్సవాలు అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణపతి ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ పరంగా వివిధ శాఖల అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఈ నెల 18వ తేదీన మొదలైన గణెశిష్ నవరాత్రి ఉత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగుతు న్నాయన్నారు. ఈ ఏడాది కమిషనరేట్ పరిధిలో 12000 పైగా వినాయకులను ప్రతిష్ఠించారన్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణెశిశ్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేందుకు కమిషనరేట్ పరిధిలో 24గంటలు ని చేస్తూ భద్రతాపరంగా పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నామన్నారు.ప్రజలు శాంతియుతంగా గణెశిష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేందుకు ముందస్తు ప్రణాళికతో పోలీస్ శాఖతో పాటు అన్ని శాఖల అధికారులతో కలిసి పనిచేస్తున్నామన్నారు. మాదాపూర్ జోన్ లోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గంగారం చెరువును మాదాపూర్ డీసీపీ సందీప్, ఇక్షచి డీసీపీ ప్రసాద్, ఏడీసీపీ నారాయణ, ఏడీసీపీ ఎస్‌బి రవి కుమార్, మియాపూర్ ఝూఆర్డర్ ఏసీపీ నరసింహారావు, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వేణుగోపాల్ రెడ్డి, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, చందానగర్ ఇన్ స్పెక్టర్ డి.పాలవెల్లి, చందానగర్ ఆఎ వెంకటేష్ తదితరులతో కలిసి సందర్శించి నిమజ్జన సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. గంగారం చెరువు వద్ద 2 భారీ క్రేన్లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకూ గంగారం చెరువులో 593కు పైచిలుకు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారన్నారు. అవసరం మేరకు చివరి రోజు వరకూ ఇంకొక క్రేన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం బాలానగర్ జోన్ లోని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువును బాలానగర్ డీసీపీ శ్రీనివాస్ రావు, ఐపీఎస్., మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ వెంకట శ్రీనివాస్, బాలానగర్ ఏడీసీపీ సత్యనారాయణ, మేడ్చల్ ఏడీసీపీ శోభన్ కుమార్, ఏడీసీపీ ఝాక్షి నారాయణ, ఏసీపీ కూకట్ పల్లి శివ భాస్కర్, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వేణుగోపాల్ రెడ్డి, కూకట్ పల్లి ఇన్ స్పెక్టర్ సురేందర్ తదితరులతో కలిసి సందర్శించారు. చెరువు వద్ద 7భారీ క్రేన్ లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకూ చెరువులో 3500 పైచిలుకు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారన్నారు. గణెశిశ్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణం లో, నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు ప్రతిష్ఠించిన గణెశిశ్ విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించామన్నారు. గణెశిష్ నిమజ్జనం మొదలుకొని అంతా ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నిమజ్జన విషయానికి వస్తే నిమజ్జనం జరిగే చెరువుల వద్ద ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నిమజ్జనం సందర్భంగా అధికారులు ముందుగానే చెరువులు, శిజీశా పాండ్స్ ను సూచించి అక్కడ

అవసరమున్న మేర వీధి దీపాలు, ఫుడ్ లైట్లు, క్రేన్లను ఏర్పాటు చేశారన్నారు. చెరువు కట్టల వద్ద విద్యుత్ లైట్లను, బ్యారికేడ్లను నిర్మించి భక్తుల సౌకర్యార్థం మంచి నీటి సౌకర్యం, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమత్తు పనులు, శానిటైజేషన్ పనుల చేపట్టామన్నారు. వినాయక నిమజ్జన విధుల్లో ఉండే ఉద్యోగులు, అధికారులు, వలంటీర్లకు ఇబ్బందులు కలుగకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. నిమజ్జనం రోజు ఆయా రూట్లలో జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖల మరియు ఇతర శాఖల సమన్వయంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టామన్నారు. నిమజ్జనం దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ పై ప్రత్యేకంగా దృష్టి సారించామని అన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీలపై దృష్టి సారించాము. ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు.

వినాయకుడి నిమజ్జనం ప్రకృతి ప్రేమ

పూజించడం, నిమజ్జనం చేయడం ప్రకృతి కోసమే

యాదాద్రి,సెప్టెంబర్27 ఒక్కో దేవతారూపాన్ని ఒక్కో తత్వానికి ప్రతీకగా చెబుతారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతిని ఆరాధిండం ఆనవాయితీ. అందుకే వినాయకుడిని మట్టితో చేసి పూజించి మట్టిలోనే కలిపేస్తాం. అందుకే వినాయ నిమజ్జనం అవసరం. వినాయకుడిని జల తత్వానికి ప్రతీక అంటారు. అందుకే 'గంగాసుతాయ నమః' అని వినాయకుణ్ని పూజిస్తారు. ప్రకృతి ధర్మాన్ని మానవాళి మరచిపోకుండా ఉండేందుకే ఏడాదికొకసారి మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు జరు పుకుంటారు. భగవంతుడు తయారు చేసిన ఈ శరీరం ఉన్నన్ని రోజులు ఎంత వైభోగం అనుభవించినా చివరకు పంచభూతాల్లో కలిసిపోవా ల్సిందే తప్ప శాశ్వతం కాదన్న సత్యాన్ని తెలియజేస్తాడు గణనాథుడు. గణపతి జలరూపానికి ప్రతినిధి కనుక నీళ్లలో లయం చేయడం ద్వారా వచ్చిన చోటుకే చేరుకుం టాడన్నది తాత్వికార్థం. వినాయక పూజలో అంతరార్థం... కుడుములు, ఉండ్రాళ్లు పెట్టడం, భారీ విగ్రహాలను ప్రతిష్ఠించడం, పూనకం వచ్చినట్టు డాన్సులు చేయడం కాదు. మట్టిని సస్యశ్యామలం చేయడంలో ప్రేరణశక్తిగా ఉన్న లంబోదరుడిని శ్రద్ధతో పూజించడమే. అందుకే మహాగణపతి అంటే పెద్ద పెద్ద రంగు రంగుల విగ్రహాలు కాదు మట్టితో తయారు చేసిన స్వచ్ఛమైన రూపాన్ని పూజించాలంటారు. భూదేవికి మనసారా నమస్కరించి,భక్తితో మట్టిని తీసుకుని గణపతి ప్రతిమచేయాలి. వానాకాలం మొదలు కావడానికి ముందే చెరువులు, కుంటల్లో క్రమపద్ధతిలో మట్టి తీయడంతో కాలవలు, కుంటలు, చెరువుల్లో నీటినిలువ సామర్థ్యం పెరుగుతుంది. అంటే వినాయకుని ప్రతిమల తయారీ వెనుకున్న ఓ అంతరార్థం చెరువులు, కాల్వల పూడికతీయడం. ఇలా చేయడం వల్ల గణనాథుడు ఇంట్లో

అడుగుపెట్టక ముందే జలసిరులతో చెరువులు, కుంటలు కళకళలాడేవి. వినాయకుడిని 21 రకాల పత్రితో పూజిస్తారు. అలా తొమ్మిది రోజులు చేయమని శాస్త్రం చెబుతోంది. ఎందుకంటే పత్రి పూజకు మనం ఎంచుకునేవి మామూలు ఆకులు కాదు. అవన్నీ ఔషధ మొక్కలకు సంబంధించిన ఆకులు. వాటి నుంచి విడుదలయ్యే ఔషధ గుణాలు గాలిలో కలుస్తాయి. దీంతో ఊర్లో అనారోగ్య సమస్యలు తొలగిపోతాయి. వైరస్, బాక్టీరియా ఇబ్బందులు పోతాయి. ఇలా తొమ్మిదిరోజులు చేయడమన్నది వైద్య పరిభాషలో చెప్పాలంటే ఒక కోర్సు లాంటిది. 21 రకాల పత్రి, ప్రతిమలోని మట్టి నీటిలో కలవడంతో వాటిలో ఔషధ గుణాలున్న ఆల్కలాయిడ్స్‌ను నీళ్లలోకి వదిలేస్తాయి. ఈ ఆల్కలాయిడ్స్ వల్ల నీళ్లలోని ప్రమాదకరమైన బ్యాక్టీరియా నశించడమే కాదు ఆక్సిజన్ శాతం పెరుగుతుంది. సాధారణంగా వినాయక చవితి రోజు విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేసి వీలుని బట్టి 3,5,7,9,11,21 రోజుల పాటూ పూజలు చేసి గంగమ్మ ఒడికి చేరుస్తారు. మండపాల్లో విగ్రహాల సంగతి సరేకానీ..కొందరు ఇళ్లలో వినాయక ప్రతిమకు ఉద్వాసన చెప్పేసి పక్కనపెట్టేస్తారు నిమజ్జనం చేయరు. అయితే ఇలా ఉంచడం వల్ల ఏదో జరిగిపోతుందనే భయం అవసరం లేదుకానీ.. విగ్రహాలు ఇంట్లో ఉంటే దాని పరిమాణానికి తగినంత నైవేద్యం తప్పనిసరిగా పెట్టాలి. పైగా గణనాథుడు అంటే గణాలకు అధిపతి..అంటే ఆయన పరివారం చాలా పెద్దది. అలాంటి వినాయకుడికి నిత్యం చిన్న బెల్లం ముక్క, చిటికెడు పంచదార నివేదించి సంతృప్తి పరచలేరు. అందుకే వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయాలని పండితులు చెబుతారు. 'పరమేశ్వర స్వరూపుడవైన ఓ గణనాయకా ! మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చి, మా పూజలు అందుకొని మమ్మల్ని అనుగ్రహించిన ఓ దైవమా! ఏ దేవలోకం నుంచి అయితే వచ్చావో, బ్రహ్మాది దేవతలు ఉండే నీ స్వస్థలమైన ఆ దేవలోకానికి వెళ్లిరమ్మ'ని ప్రార్థిస్తూ గణెశిశు డిని నిమజ్జనం చేస్తారు.

రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన

- చంద్రబాబు అరెస్ట్ అక్రమమని తెలుసు

-జగన్ దిగిపోయేదాకా టిడిపి పోరాటం

-టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ఆగ్రహం

అమరావతి,సెప్టెంబర్27:రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన కొనసాగుతోందని టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య అన్నారు. చంద్రబాబుకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక జైలుకు పంపారన్నారు. చంద్రబాబుకు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న నిరసనలతో ప్రభుత్వం కళ్లు తెరవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించే విధంగా పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్ దిగిపోయే దాకా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు సాగాయి. అవినీతి, అక్రమ కేసుల్లో జైలుకు వెళ్లిన వ్యక్తి, నేడు అవినీతిపై నీతులు నీతులు చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించడమే నని అన్నారు. ప్రజాసేవకుడైన చంద్రబాబును సీఎం అన్యాయంగా జైలుకు పంపారని అన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి తన పతనాన్ని తానే కోరి తెచ్చుకుంటున్నారని ఆరోపించారు. మంత్రులు అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, రోజా, మాజీ మంత్రి కొడాలి నాని తదితరులు జగన్ మెప్పుకోసం ఏం మాట్లాడుతున్నారో, ఎందుకు మాటా డుతున్నారో తెలియకుండా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎప్పుడూ ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేస్తామే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయలేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక రాజకీయాలు మొత్తం దారుణంగా తయారయ్యాయని అన్నారు. కొడాలి నానికి ప్రజల గురించి, రాష్ట్రం గురించి తెలియదని, సంస్కారం ఉన్నవారె వరూ నానిలా దిగజారి మాట్లాడరని అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినప్పటి నుంచి గ్రామగ్రామాన కులాలు, మతాలకు అతీతంగా జరుగుతున్న నిరసనలు, ధర్నాలు నీకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. జగన్ రెడ్డి 16 నెలలు జైల్లో ఉన్నప్పుడు ప్రజల్లో ఇంత స్పందన వచ్చిందా? ప్రజల కోసం చంద్రబాబు పని చేశాడు కాబట్టే ఆయనకు ప్రజల మద్దతు

లభిస్తోందన్నారు. వ్యవస్థల్ని గుప్పెట పెట్టుకొని అక్రమ కేసులతో చంద్రబాబుని జైలుకు పంపారని మండిపడ్డారు. లోకేష్‌పై రింగ్ రోడ్డు కేసు పెట్టేందుకు రెడీ అవుతున్నారని అన్నారు. 16 నెలలు జైల్లో ఉన్న జగన్, చంద్రబాబుని జైల్లో పెట్టి శు నకానందం పొందుతున్నాడని అన్నారు. లోకేశ్, చంద్రబాబు, ప్రజలు ఒకవైపు ఉంటే జగన్ రెడ్డి, అతని పార్టీ మాత్రమే దిక్కుతోచని స్థితిలో మరోవైపు ఉందన్నారు. ప్రజలకు నిజంగా మంచి చేశానని జగన్ అనుకుంటే ఇప్పుడు పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు.

కర్నాటకలో కావేరీ కాక.. .ముదిరిన జల వివాదం

బెంగళూరు,సెప్టెంబర్ 27ః తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరీ జలాల వివాదం ముదురుతోంది. తమిళనాడుకు కావేరీ జలాల విడుదలను వ్యతిరేకిస్తూ కర్ణాటక జల సంరక్షణ సమితి బెంగళూరు నగర బంద్ కార్యక్రమం చేపట్టింది. కురుబురు శాంతకు మార్ నేతృత్వంలో జరిగిన ఈ బంద్‌లో రాష్ట్రానికి చెందిన రైతు, ఇతర సంఘాలు పాల్గొన్నాయి. తమిళనాడుకు కావేరీ జలాలను విడుదల చేయొద్దని, కరువు కాలంలో పరిస్థితులను అంచనా వేయడానికి ఈసీ వంటి ఒక సంస్థను ఏర్పాటు చేయాలని, మేకదాతు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టును అమలు చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. సుమారు 1000 మంది ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రభుత్వం మూడు రోజుల్లోగా ఓ నిర్ణయాన్ని ప్రకటించాలని శాంత కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నగరంలోని సాధారణ జనజీవనంపై బంద్ ప్రభావం పడింది. నగరంలోని విద్యాసంస్థలు, దుకాణాలు మూతపడ్డాయి. సెప్టెంబర్ 13 నుంచి 15 రోజుల పాటు తమిళనాడుకు రోజుకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ(సీడబ్ల్యూఎంఏ) కర్ణాటక ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది.

కావేరీ జలాలపై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తాం: సిద్దరామయ్య

బెంగుళూరు: తమిళనాడుకు కావేరీ జలాలు విడుదల చేయాలంటూ కావేరీ జల నియంత్రణ కమిటీ జారీ చేసిన ఆదేశాలను సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామన్నారు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య.

బుధవారం మాలె మహదేశ్వర హిల్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం సిద్దరామయ్య... తమవద్ద తగినంత నీరు లేదని జల నియంత్రణ కమిటీకి నివేదిక సమర్పించామని.. సెప్టెంబర్ 25 నాటికి కావేరీ బేసిన్‌లోని నాలుగు రిజర్వాయర్ల ఇన్‌ఫ్లో చాలా తక్కువగా ఉందని వాటి సామర్థ్యంలో 53.04 మాత్రమే ఉందన్నారు. ఈ ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో గత 123 ఏళ్లలో ఎన్నడు లేనంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు.12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలంటూ తమిళనాడు కావేరీ జల నియంత్రణ కమిటీని కోరగా సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 15 వరకు రోజుకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సిందిగా కమిటీ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా తక్కువ వర్షపాతం నమోదైందని ఇప్పటికీ తాగునీటి సమస్య ఉన్నా వ్యవసాయానికి మాత్రమే నీటిని సమకూర్చ గలుగుతున్నామన్నారు.ఇదిలా ఉండగా తమిళనాడు ప్రభుత్వం మొత్తం 12000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరగా 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే సరిపోతుందన్న సీడబ్ల్యుఆర్‌సీ ఆదేశాలపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సంతృప్తిని వ్యక్తం చేసారు.

స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ బెంచ్ మార్క్ సూచీలు బుధవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బెంచ్ మార్క్ సూచీలు ఉదయం నష్టాలతో మొదలయ్యాయి.
ఇంట్రాడే లో కొనుగోళ్ల అండతో కోలుకొని లాభాల్లోకి వెళ్లాయి. దేశీయ బెంచ్ మార్క్ సూచీలు బుధవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బెంచ్ మార్క్ సూచీలు ఉదయం నష్టాలతో మొదలయ్యాయి. ఇంట్రాడే లో కొనుగోళ్ల అండతో కోలుకొని లాభాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ 65,925.64 పాయింట్ల నష్టంతో ప్రారంభం కాగా.. ఇంట్రాడేలో 65,549.96 పాయింట్ల కనిష్ఠానికి.. ఆ తర్వాత 66,172.27 గరిష్ఠాన్ని అందుకున్నది. చివరకు 173.22 పాయింట్ల లాభంతో 66,118.69 వద్ద ముగిసింది. నిఫ్టీ 51.75 పాయింట్ల లాభపడి

19,716.45 దగ్గర స్థిరపడింది.

ఎలక్ట్రిక్ స్కూటర్‌పై భారీ తగ్గింపు..

ఇంకా వడ్డీ లేకుండా ఈఎంఐలో కొనండిలా!

కొత్తగా స్కూటర్ కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? అయితే సూపర్ డూపర్ ఆఫర్ అందుబాటులో ఉంది. భారీ తగ్గింపు సొంతం చేసుకోవచ్చు. ఎలక్ట్రిక్ స్కూటర్ కొనే ఆలోచనలో ఉన్న వారు ఈ ఆఫర్ సొంతం చేసుకోవచ్చు.

ప్రముఖ ఈకామర్స్ సంస్థల్లో ఒకటిగా ఉంటూ వస్తున్న ఫ్లిప్‌కార్ట్‌లో (%ఖీశ్రీఅజూఝతీ%) ఈ ఆఫర్ అందుబాటులో ఉంది. ఇంతకీ ఏ స్కూటర్‌పై ఆఫర్ ఉంది? ఎంత డిస్కౌంట్ వస్తోంది? అనే అంశాలను మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఫ్లిప్‌కార్ట్‌లో ఒకాయ ఫాస్ట్ ఎఫ్2బీ ఎలక్ట్రిక్ స్కూటర్ అందుబాటులో ఉంది. ఈ స్కూటర్‌పై భారీ తగ్గింపు ఉంది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఎంఆర్‌పీ రూ. 99,950గా ఉంది. అయితే మీరు దీన్ని ఇప్పుడు రూ. 90,950కు కొనుగోలు చేయొచ్చు. అంటే మీకు ఏకంగా రూ. 9 వేల తగ్గింపు వస్తోందని చెపుకోవచ్చు. ఎలక్ట్రిక్ స్కూటర్ కొనే వారికి ఇది భారీ ఆఫర్ అని చెప్పుకోవచ్చు. ఐసీఐసీఐ క్రెడిట్ కార్డు ద్వారా ఈ స్కూటర్ కొంటే అప్పుడే తగ్గింపు లభిస్తుంది.
గుడ్ న్యూస్..
బంగారం ధరలు పతనం, వెండి ధమాల్, ఈరోజు కొత్త రేట్లు ఇవే!

ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక్కసారి చార్జింగ్ పెడితే 80 కిలోమీటర్లు వెళ్తుంది. దీని టాప్ స్పీడ్ గంటకు 70 కిలోమీటర్లు. చార్జింగ్ టైమ్ 5 గంటలు పడుతుంది. ఇందులో ట్యూబ్ లెస్ టైర్లు ఉన్నాయి. బ్యాటరీ ఇండికేటర్, కాంబి బ్రేకింగ్ సిస్టమ్, మూడు రైడింగ్ మోడ్స్, డే టైమ్ రన్నింగ్ లైట్స్, 4.4 కేడబ్ల్యూహెచ్ డ్యూయెల్ బ్యాటరీ, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, రివర్స్ మోడ్, స్పీడో మీటర్ వంటివి కూడా ఉన్నాయి. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌పై మూడేళ్ల వరకు వారంటీ అందుబాటులో ఉంటుంది.దివాలా తీసిన బ్యాంక్.. కస్టమర్లకు రూ.5 లక్షలు!
ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌పై ఆకర్షణీయ ఈఎంఐ ఆఫర్లు కూడా ఉన్నాయి. నో కాస్ట్ ఈఎంఐ పొందొచ్చు. 12 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ఉంది. నెలకు రూ. 8,330 కట్టాలి. అదే 9 నెలల టెన్యూర్ అయితే రూ. 11,106 పడుతుంది. ఇక ఆరు నెలలకు అయితే రూ. 16,659 చెల్లించాలి. లేదంటే రెగ్యులర్ ఈఎంఐ కూడా పెట్టుకోవచ్చు. 24 నెలల వరకు టెన్యూర్ పెట్టుకోవచ్చు. నెలకు రూ. 4847 పడుతుంది. ఇక 18 నెలల టెన్యూర్ అయితే నెలకు రూ. 6236 పడుతుంది. అందు వల్ల అందుబాటు ధరలో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ కొనుగోలు చేయాలని భావించే వారు ఈ ఆఫర్‌ను ఒకసారి పరిశీలించొచ్చు. ఇంకా ఇతర స్కూటర్లపై కూడా డీల్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

చేస్తే ఈ స్టార్టప్ కంపెనీలోనే పని చేయాలి..

ఇటీవల యునికార్న్‌గా మారిన ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో భారత్‌లో అత్యధిక మంది ప్రొఫెషనల్స్ ఇష్టపడే వర్క్‌ప్లేస్ పరంగా అగ్ర స్టార్టప్‌గా అవతరించింది.

ప్రముఖ రిక్రూటింగ్ ప్లాట్‌ఫామ్ లింక్డ్‌ఇన్ 'టాప్ 20 ఇండియన్ స్టార్టప్‌ల జాబితా'ను తాజాగా విడుదల చేసింది. తమకున్న దాదాపు కోటి మంది సభ్యుల డేటా ఆధారంగా నిపుణులు పని చేయాలనుకునే అభివృద్ధి చెందుతున్న కంపెనీల వార్షిక ర్యాంకింగ్ లింక్డ్‌ఇన్ రూపొందించింది.ఉద్యోగుల వృద్ధి, ఉద్యోగార్థుల ఆసక్తి, కంపెనీలో మెంబర్ ఎంగేజ్‌మెంట్ తదితర అంశాల్లో పురోగతి సాధించి జెప్టో టాప్ ప్లేస్‌లో నిలిచింది. గతేడాది ఇదే లింక్డ్‌ఇన్ టాప్ కంపెనీల జాబితాలో 4వ స్థానంలో ఉన్న ఈ కంపెనీ ఈ ఏడాది మూడు స్థానాలు మెరుగుపర్చుకుని టాప్ ర్యాంక్‌ను సాధించింది.
ఇక ఈ ర్యాంకింగ్‌లో జెప్టో తర్వాతి స్థానాలలో వరుసగా ఈవీ క్యాబ్ అగ్రిగేటర్ బ్లూస్మార్ట్, ఫిన్‌టెక్ కంపెనీ డిట్టో ఇన్సూరెన్స్, ఆడియో ఓటీటీ ప్లాట్‌ఫామ్ పాకెట్ ఎఫ్ఎం, స్కైరూట్ ఏరోస్పేస్ ఉన్నాయి. ఈ సంవత్సరం జాబితాలో ఉన్న 20 స్టార్టప్‌లలో 14 కొత్తగా చోటు దక్కించుకోవడం విశేషం.

'సైలెంట్ కిల్లర్' గుప్పిట్లో 18 కోట్ల మంది ఇండియన్స్

సైలెంట్ కిల్లర్ గా పేరొందిన 'హైబీపీ' సైలెంట్ గా మన దేశంలో 18.83 కోట్ల మందిని తన గుప్పిట్లోకి తీసుకుంది. అయితే వీరిలో కేవలం 37 శాతం మందికే తమకు హైబీపీ ఉన్న విషయం తెలుసు. ఈమేరకు వివరాలతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తాజాగా ఒక నివేదికను విడుదల చేసింది. హైబీపీ అనేది గుండెపోటు, స్ట్రోక్స్ వంటి హృదయ సంబంధ వ్యాధులకు దారితీస్తుంది. వీటి వల్లే భారత్ లో 52% మరణాలు సంభవిస్తున్నాయని రిపోర్ట్ లో పేర్కొన్నారు. హైబీపీ సమస్యను వెంటనే గుర్తించి.. వైద్య చికిత్సతో అదుపులోకి తేగలిగితే లక్షలాది మంది ప్రాణాలను కాపాడొచ్చన్నారు. ఇండియాలోని 27 రాష్ట్రాల్లో హైబీపీ ఉన్న 58 లక్షల మంది ఇండియన్ హైపర్‌టెన్షన్ కంట్రోల్ ఇనిషియేటివ్‌కింద చికిత్స పొందుతున్నారు. అయితే వారికి తగినన్ని మందులు అందుబాటులో లేవని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది.
ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ముగ్గురు పెద్ద వయస్కులలో ఒకరికి అధిక రక్తపోటు ఉందని నివేదిక తెలిపింది. హైబీపీ ఉన్నవారిలో 80 శాతం మందికి సరైన చికిత్స అందడం లేదని పేర్కొంది. ప్రపంచ జనాభాలో మూడింట ఒకవంతు మందికి హైబీపీ ఉండగా.. వారిలో సగం మందికే మాత్రమే ఆ విషయం తెలుసని వివరించింది. వరల్డ్ వైడ్ గా ఏటా 46 లక్షల మంది గుండెపోటు, స్ట్రోక్‌లతో మరణిస్తున్నారని నివేదికలో ప్రస్తావించారు.

ఈ జ్యూస్ రోజూ తాగితే చాలు మధుమేహం ఎంత ఉన్నా. ఇట్టే మాయం, కేన్సర్‌కు సైతం చెక్

ఆధునిక శాస్త్ర విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినా మధుమేహానికి ఇంకా చికిత్స మాత్రం అందుబాటులో లేదు. మధుమేహం ఎంత ప్రమాదకరమైందో..నియంత్రణ కూడా అంతే సులభం.

ఎందుకంటే నియంత్రణ అనేది పూర్తిగా మన చేతుల్లోనే ఉంది. ఆ వివరాలు తెలుసుకుందాం.. దయాబెటిస్ నియంత్రించేందుకు చాలామంది చాలారకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. కొంతమంది అయిష్టమైనా సరే మధుమేహం నుంచి విముక్తి పొందేందుకు కాకరకాయ జ్యూస్ తాగుతుంటారు. కానీ ఇది మధుమేహానికి అద్భుతమైన పరిష్కారంగా చెప్పవచ్చు. ఇందులో ఉండే విటమిన్ సి, జింక్, ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్ ఎ పోషకాలు బ్లడ్ షుగర్ స్థాయిని తగ్గించడమే కాకుండా కొలెస్ట్రాల్, స్థూలకాయం, థైరాయిడ్ వంటి ఇతర సమస్యల్ని కూడా తగ్గించడంలో దోహదపడతాయి. అయితే చాలామంది చేదుగా ఉంటుందనే కారణంతో కాకరకాయ జ్యూస్ తాగలేరు. చేదు లేకుండా కూడా కాకరకాయ జ్యూస్ తయారు చేసుకోవచ్చు. రుచితో పాటు పౌష్టిక గుణాలు కలిగి బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి.
కాకరకాయ జ్యూస్ తయారు చేసేందుకు ముందుగా కాకరకాయల్ని బాగా శుభ్రం చేసుకోవాలి. తరువాత మధ్యలో కట్ చేసి మధ్యలో భాగం తొలగించాలి. కాకరకాయ తొక్క కూడా ఆరోగ్యానికి చాలా మంచిది కావడం వల్ల తొక్కతో సహా తీసుకోవాలి. జ్యూసర్‌లో జ్యూస్ చేసుకోవాలి. ఇందులో కొద్దిగా నిమ్మరసం, కొద్దిగా పింక్ సాల్ట్, కొద్దిగా నీళ్లు వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. అంతే వడపోసి సేవించడమే. కాకరకాయ విత్తనాలు జ్యూస్‌లో లేకుండా చూసుకోవాలి.కాకరకాయ జ్యూస్‌తో కేవలం బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గడమే కాకుండా బరువు కూడాతగ్గించుకోవచ్చు. కాకరకాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఆకలి తగ్గడమే కాకుండా బరువు నియంత్రణలో ఉంటుంది. కాకరకాయలో ఉండే విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్లు వల్ల ఇమ్యూనిటీ అద్భుతంగా పెరుగుతుంది. కాకరకాయ జ్యూస్ రోజూ క్రమం తప్పకుండా తాగడం వల్ల కేన్సర్ నుంచి పోరాడే శక్తి లబిస్తుంది. కొన్ని రకాల కేన్సర్ కణాలు అంతమౌతాయి. కాకరకాయ జ్యూస్ రోజూ తాగడం వల్ల ఇందులో ఉండే పొటాషియం వల్ల గుండెకు ఆరోగ్యం చేకూరుతుంది. రక్త పోటు నియంత్రణలో ఉంటుంది. కాకరకాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.మరి కాకరకాయ జ్యూస్ ఏ సమయంలో తాగాలనేదే అసలు ప్రశ్న. కాకరకాయ జ్యూస్‌ను రోజూ పరగడుపున ఉదయం వేళ తీసుకుంటే మంచి ఫలితాలుంటాయంటున్నారు వైద్య నిపుణులు. ఎందుకంటే పరగడుపున తీసుకుంటే అందులోని పోషకాలు అద్భుతంగా శరీరంలోకి సంగ్రహించబడతాయి.

నెయ్యి తింటే ప్రయోజనాలే కాదు..

సమస్యలు కూడా ఉన్నాయ్..!

శతాబ్దాలుగా భారతీయ ఆహారంలో నెయ్యి ముఖ్యమైన భాగం. ఇది ఆహారం రుచిని పెంచుతుంది. ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఏదైనా ఆహారంలో కొద్దిగా నెయ్యి వేస్తే దాని రుచి పెరుగుతుంది.శరీరానికి అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-డి, విటమిన్-ఇ, ప్రొటీన్లతో పాటు అనేక పోషకాలు ఇందులో లభిస్తాయి. కానీ నెయ్యి ఎక్కువగా తినడం వల్ల కూడా సమస్యలు వస్తాయని మీకు తెలుసా..? అవును అదనపు నెయ్యి ప్రయోజనానికి బదులుగా హాని కలిగిస్తుంది. నెయ్యి తినడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.
బరువు పెరుగుట సమస్య
మీరు బరువు తగ్గాలనుకుంటే మీ ఆహారంలో నెయ్యిని తక్కువ పరిమాణంలో చేర్చండి. నెయ్యి ఎక్కువగా తినడం వల్ల మీ బరువు తగ్గడానికి బదులు పెరుగుతారు. నెయ్యిలో కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కానీ ఇందులో కేలరీలు పుష్కలంగా ఉంటాయి. అధికంగా తినడం వల్ల మీరు ఊబకాయం పొందవచ్చు.గుండె రోగులకు హానికరంఅధిక మొత్తంలో నెయ్యి తినడం గుండె సమస్యలు ఉన్నవారికి ప్రమాదకరం. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

మహేష్‌బాబు తొలిసారిగా రిస్క్

రాజమౌళి డైరెక్షన్‌లో సినిమాకు ప్లాన్..? రిస్కు తీసుకోవడానికి పెద్దగా ఇష్టపడని మహేష్ బాబు ఇప్పుడు అదే చేయాలని ఫిక్స్ అయిపోతున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఈయన నెక్స్ట్ సినిమా రాజమౌళితో ఉందని ప్రపంచం మొత్తానికి తెలుసు. కానీ అలా కాకుండా రాజమౌళి కంటే ముందే మరో సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఈ వార్త విని మహేష్ అభిమానులు సంతోషపడుతున్నారు. మరోవైపు కన్ఫ్యూజ్ కూడా అవుతున్నారు. ఇంతకీ రాజమౌళి సినిమా ఉందా లేదంటే మరోసారి వాయిదా పడిందా అనే అనుమానాలు కూడా వస్తున్నాయి. అయితే అందులో ఎలాంటి డౌట్స్ అవసరం లేదు. సినిమా ఖచ్చితంగా ఉంటుంది.. అందులోనూ రాజమౌళి నెక్స్ట్ సినిమా అయితే మహేష్ బాబు తోనే ఉంటుంది.. కాకపోతే మహేష్ బాబు నెక్స్ట్ సినిమా రాజమౌళితో ఉంటుందా లేదా అనేది మాత్రం ఇప్పుడు కాస్త అనుమానంగా మారింది. ప్రస్తుతం గుంటూరు కారం సినిమాతో బిజీగా ఉన్నాడు మహేష్ బాబు. ఈ సినిమా షూటింగ్ డిసెంబర్ నాటికి పూర్తి కానుంది. అంటే జనవరి నుంచి రాజమౌళి సినిమా మొదలయ్యే వరకు మహేష్ ఖాళీగానే ఉంటాడు. దాంతో ఆ గ్యాప్ లో ఏం చేయాలో తెలియక మరో సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నాడు సూపర్ స్టార్. వినడానికి ఇది కాస్త విచిత్రంగా అనిపించిన ఇదే నిజం. ఎందుకంటే రాజమౌళి సినిమా అంటే కనీసం మూడు నాలుగేళ్లు పడుతుంది. ఎంత లేదన్న 2026 వరకు మహేష్ మళ్ళీ సినిమా చేయడు. అందుకోసమే అంత గ్యాప్ ఇవ్వకుండా ఆ లోపే మరో సినిమా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాడు సూపర్ స్టార్. దీనికోసమే దర్శకుల వేట కూడా మొదలైంది.

అన్ని కుదిరితే జనవరి నుంచి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆగస్టు నాటికి విడుదల చేయాలి అనేది దర్శక నిర్మాతల ప్లాన్. నిజానికి డిసెంబర్ నుంచి రాజమౌళి వర్క్ షాప్ మొదలుపెట్టాలి అనుకున్నాడు.. కానీ స్క్రిప్ట్ పరంగా ఇంకా డిస్కషన్స్ నడుస్తుండడంతో ప్రీ ప్రొడక్షన్ కు ఇంకా టైం తీసుకునేలా ఉంది.ఆ గ్యాప్ ను అనిల్ రావిపూడి సినిమాతో పూడ్చాలని చూస్తున్నాడు.

అలా చేస్తే మరో సినిమా ఎక్కువ చేసినట్టు ఉంటుంది.. గ్యాప్ ఎక్కువగా వచ్చినా ఆ ఫీల్ కూడా ఉండదు. ఒకవేళ ఈ ప్లాన్ వర్కవుట్ అయితే సంక్రాంతి గుంటూరు కారం.. ఆగస్టు నాటికి అనిల్ రావిపూడి సినిమాలు విడుదల కానున్నాయి. ఈ ఊహ వినడానికి చాలా బాగుంది. ఇదే నిజమైతే మహేష్ బాబు అభిమానులకు అంతకంటే పెద్ద పండుగ ఇంకోటి ఉండదు.

లియో ఆడియో ఫంక్షన్ క్యాన్సిల్.. కారణం అదేనా

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ జోసెఫ్‌హీరోగా స్టార్ హీరోయిన్ త్రిష (హీరోయిన్ గా తెరకెక్కుతున్న లేటెస్ట్ పాన్ ఇండియన్ మూవీ "లియో".. సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లియో' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఇక ఒక్కొక్కటిగా ఈ సినిమాపై వస్తున్న వార్తలకు ఈ సినిమాపై ఫ్యాన్స్ లో మరిన్ని హోప్స్ పెరుగుతున్నాయి.

సెవన్ స్క్రీన్ స్టూడియో పై లలిత్ కుమార్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాకు అనిరుద్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.. ఈ సినిమాను అక్టోబర్ 19న దసరా కానుకగా రిలీజ్ చేయనున్నారు. ఇక ఈ సినిమాలో అర్జున్ సర్జా,సంజయ్ దత్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మరి రిలీజ్ డేట్ దగ్గర పడే కొద్దీ మేకర్స్ ప్రమోషన్స్ మరింత చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు..

ఇప్పటికే ఈ సినిమా నుండి వచ్చిన ఫస్ట్ సాంగ్, అనౌన్స్ మెంట్ గ్లింప్స్ అందరిని ఆకట్టుకుని సినిమాపై అంచనాలు మరిన్ని పెంచేసాయి. ఇక ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ సెప్టెంబర్ 30న చేయాలని మేకర్స్ భావించారు. కానీ మేకర్స్ ఊహించిన దాని కంటే ఎక్కువగా ఫ్యాన్స్ నుండి పాస్ లకు రిక్వెస్ట్ లు రావడంతో భారీగా అభిమానులు వచ్చే అవకాశం ఉందని గ్రహించారు.

ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ముంబై డైరీస్ 26/11వెబ్ సిరీస్.2

అమెజాన్ ప్రైమ్‌లో వచ్చిన ముంబై డైరీస్ 26/11వెబ్ సిరీస్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నవంబర్ 26, 2008లో ముంబైలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో వచ్చిన ఈ సిరీస్ తొలి సీజన్ ప్రేక్షకులను కట్టి పడేసింది. కొంకణా సేన్ శర్మ, మోహిత్ రైనా, టీనా దేశాయ్ ప్రధాన పాత్రలు పోషించగా.. డి-డే, బాట్లా హౌస్ చిత్రాల ఫేమ్ నిఖిల్ అద్వానీ ఈ వెబ్ సిరీస్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ఇక ఈ సిరీస్ సీజన్ 2 వస్తున్నట్లు మేకర్స్ ఇటీవలే ప్రకటించారు. అయితే ఈ సీజన్ 2కు సంబంధించి రీసెంట్‌గా ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సిరీస్ నుంచి మేకర్స్ టీజర్ వదిలారు. టీజర్ గమనిస్తే.. మొదటి సీజన్ 2008లో ముంబైలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో ఉండగా.. రెండో సీజన్ ముంబై వరదల నేపథ్యంలో రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సీజన్ 2 అక్టోబర్ 6 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

చిన్నతో ప్రేక్షకుల ముందుకు సిద్దార్థ తెలుగు తెరపై బాయ్స్,

నువ్వొస్తానంటే నేనొద్దంటాన, బొమ్మరిల్లు , ఓయ్, వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు కథానాయకుడు సిద్ధార్థ్ . ఆయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా చిత్తా. ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్, ఈటాకీ ఎంటర్‌టైనమెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సేతుపతి సినిమా ఫేమ్ అరుణ్ కుమాం దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మేకర్స్ తమిళ్, మలయాళం, కన్నడ వెర్షన్‌లకు సంబంధించిన టీజర్, ట్రైలర్‌లను విడుదల చేయగా మంచి స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమా తెలుగు వెర్షన్‌కు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. చిత్తా సినిమాను తెలుగులో 'చిన్నా' పేరుతో డబ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఈ సినిమా తెలుగు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు టాలీవుడ్ నాచురల్ హీరో నాని లాంచ్ చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. ఈ మూవీని తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో సెప్టెంబర్ 28న విడుదల చేయనున్నారు.

ఆ వార్తలు పూర్తిగా అబద్ధం

హీరోయిన్ నిత్యామీనన్‌ను ఓ తమిళ నటుడు వేధించాడని వస్తున్న వార్తలను ఆమె తీవ్రంగా ఖండించింది. 'ఆ వార్తలన్నీ అవాస్తవం. నేను ఏ ఇంటర్వ్యూలోనూ అలా చెప్పలేదు. ఈ రూమర్ క్రియేట్ చేసింది ఎవరో నాకు చెప్పండి.. ఇలాంటి పిచ్చి వార్తలను క్రియేట్ చేసేవారికి నేను ఫుల్ స్టాప్ పెట్టాలని అనుకుంటున్నాను. జర్నలిజంలో ఓ వర్గం ఇలా ఈ స్థాయికి దిగజారింది.. ఇంత కంటే కాస్త మంచి పనులు చేయండని నేను కోరుతున్నాను' అని నిత్యా మీనన్ పోస్ట్ వేసింది. అంతేకాకుండా దొంగదొరికాడంటూ ఆ ఫేక్ వార్తలు సృష్టించిన వారి పోస్ట్‌లను ట్వీట్‌లో వేసింది.

ఆ టాలీవుడ్ స్టార్ హీరోకు తల్లిగా నటించనున్న ప్రియమణి..?

ఒకానొక సమయంలో వరుసగా లు చేస్తూ హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రియమణి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ ఈ అమ్మడికి టర్నింగ్ పాయింట్ అని చెప్పులి.

దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ప్రియమణికి వరస ఆఫర్స్ క్యూ కట్టాయి. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ భాషల్లోనూ లు చేసింది ప్రియమణి. అయితే రానురాను ఈ చిన్నదానికి అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. దాంతో ఇప్పుడు అడపాదడపా లు చేస్తోంది. రీసెంట్ గా వెంకటేష్ నటించిన నారప్ప లో నటించింది. అలాగే తాజాగా వచ్చిన షారుఖ్ ఖాన్ జవాన్ లో కీలక పాత్రలో కనిపించింది ప్రియమణి.ఇదిలా ఉంటే ఇప్పుడు ప్రియమణి కి సంబంధించిన ఓ వార్త ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఓ స్టార్ హీరోకు ప్రియమణి తల్లిగా నటించనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఆ హీరో మరెవరో కాదు తనతో కలిసి నటించిన ఎన్టీఆర్. ఎన్టీఆర్ కు ప్రియమణి తల్లిగా నటిస్తున్నారంటూ చక్కర్లు కొడుతున్నాయి. దేవర లో ప్రియమణి తారకు కు తల్లిగా కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది.